

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 29 జులై 2025 పేజీలు 8


## పత్తి విత్తన రైతులకు బకాయిలు వెంటనే చెల్లించాలి

- సీడ్ కంపనీల ప్రతినిధులకు మంత్రి తుమ్మల ఆదేశం
- రైతుల సమస్యను తుమ్మల దృష్టికి తీసుకెళ్లిన మంత్రి జూపల్లి, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా సీడ్ పత్తి సాగు చేసిన రైతులకు పెండింగ్ బిల్లులను నెలలోగా చెల్లించాలని సీడ్ కంపెనీలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గద్వాల జిల్లా రైతులు సుమారు 50 వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను సాగు చేశారని, నెలల గడిచినా ఇప్పటి వరకు వారికి సంబంధిత కంపెనీలు డబ్బు చెల్లింపులు చేయలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎంఎల్ఏ కృష్ణామోహన్ రెడ్డితో కలిసి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. ఇదే అంశంపై మంత్రి జూపల్లి కృష్ణారావు, గద్వాల ఎంఎల్ఏ కృష్ణామోహన్‌రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి స్థంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపి, సీడ్ కంపనీల ప్రతినిధులతో సచివాలయంలో మంత్రి తుమ్మలడా.బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, గద్వాల జిల్లా రైతాంగం పత్తి విత్తనాల ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, దేశానికి తలమానికమని అన్నారు. విత్తన ఉత్పత్తి చేసి కంపెనీలకు అందిస్తే ఆయా కంపెనీలు రైతులకు ఇప్పటి వరకు డబ్బులు చెల్లించకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ఆయా కంపెనీలు తక్షణమే స్పందించి నెల రోజుల్లోగా బకాయిలను రైతులకు వెంటనే చెల్లించాలని సీడ్ కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు. అన్ని కంపెనీలు కలిపి సుమారు రూ.700 కోట్లు రైతులకు బకాయిలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతులు, వారిపై ఆధారపడిన రైతుకూలీలు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, వారికి చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా లాంటి కార్యక్రమాలతో రాష్ట్ర రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. వేలకోట్ల రూపాయలు రైతులకు ఇచ్చి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. రైతుల లాభం, సౌకర్యం, వారి సంక్షేమమే మా ప్రాధాన్యమని మంత్రి అన్నారు.

## రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- కేజీబీవీ విద్యార్థులకు వేడి ఆహార పదార్థాలు అందించాలి
- రైతుల సమస్యలను త్వరగా పరిష్కరించాలి
- కలెక్టర్ విజయేందిర బోయి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఇటీవల కురిసిన వర్షాలకు రైతులకు అవసరమైన ఎరువులను కొరత లేకుండా అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు.సోమవారం మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని సీజనల్ వ్యాధుల అప్రమత్తంగా ఉండాలని, గ్రామంలో పారిశుధ్యం పట్ల తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు, వర్షాకాలం వ్యాధుల పట్ల ప్రజల చాలా జాగ్రత్తగా ఉండాలని,ఆరోగ్య నియమాలను పాటించాలని,ఆరోగ్య సమస్యలు ఏమైనా వస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని అన్నారు.గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. తదనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దగ్గరికి వెళ్లి రైతులతో ఎరువుల కొరత గురించి అడిగి తెలుసుకున్నారు, కలెక్టర్‌తో రైతులు మాట్లాడుతూ ఒక్క రైతుకు రెండు యూరియా బస్తాలు ఇస్తున్నారని సరిపోవటం లేదని తెలిపారు, అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ రైతులకు యూరియా కొరత రాకుండా చూడాలని వ్యవసాయ సిబ్బందికి తహసిల్దార్ కు సూచనలు చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని,² కజీబీవీ పాఠశాలను సందర్శించి 10వ,తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు, విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులకు రాత్రి భోజనానికి అందించవలసిన ఆహార పదార్థాలు మధ్యాహ్నం వండి పెట్టడం వల్ల చల్లగా కావడం కలెక్టర్ గమనించి, ఇంత చల్లటి పదార్థాలను విద్యార్థు లకు వడ్డించరాదని, వేడి వేడి పదార్థాలను అందించాలని సిబ్బందికి సూచనలు చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిం చారు, ఇటీవల నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్నటువంటి అన్ని పనులను త్వరగా పూర్తి చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.కృష్ణ, మండల ప్రత్యేక అధికారి సునీత, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరాం నాయక్, ఎంఈఓ నాగ్య నాయక్, సింగిల్ విండో చైర్మన్ మాడేమోని నరసింహులు మండల పరిధిలోని వివిధ శాఖల ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఒసి అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** అనారోగ్యాన్ని గురై మెరుగైన వైద్యం చేయించుకునేందుకు కుటుంబ ఆర్థికప రిస్థితులు సరిగా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేయూతనందించారు. రూ.1,50,000 విలువగల ఎల్ఒసినీ మంజూరు చేయించి వారి కుటుంబానికి అండగా నిలబడ్డాడు. వనపర్తి మండలం కడుకుంట గ్రామానికి చెందిన గొడుగు వెంకటయ్య గొడుగు బక్కన్న గత కొంతకాలంగా అనారోగ్యానికి గురయ్యారు. వారికి మెరుగైన వైద్యం అందించేందుకు తమకు సహాయ సహకారాలు అందించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డిని కోరగా అందుకు స్పందించినాయన ప్రభుత్వ పరంగా 1,50,000 ఎల్ఒసినీ మంజూరు చేయించారు.ఈ క్రమంలో మంజూరైన ఎల్ఒసినీ సోమవారం హైదరాబాదులోని మాదాపూర్‌లో గల కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తాం

- అచ్చంపేట మండలంలో లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.
- రేషన్ కార్డులు పంపిణీ నిరంతర ప్రక్రియ
- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామని రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం నాడు అచ్చంపేట పట్టణంలోని ఆ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల లబ్ధిదారులకు టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ రామకృష్ణ నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉప ఎన్నికలు వస్తేనే రేషన్ కార్డులు పంపించేశారని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం అచ్చంపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.గత౦లో కేసీఆర్ కు అధికారం అప్పగిస్తే బతుకులు బాగుపడతాయని అని భావించి రెండుసార్లు గెలిపించిద్రని, ఈ రెండు సార్లు అధికారంలో ఉన్న కేసీఆర్, ఆయన హయాంలో మంత్రులు, ఎమ్మెల్యేలుగా ఉన్నవారు కట్టు కథలతో కాలయాపన చేశారు తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. ఎన్నికలకు ముందు వారికున్న ఆస్తులు.. అమాంతం పెంచుకున్నారు తప్ప. ప్రజలకు ఉపయోగపడే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయారు అని ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆరోపించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఎన్నికల హామీల్లో భాగంగా 6 గ్యారంటీలను ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేస్తుందని, రైతులందరికీ రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా, రైతు బీమా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఎన్నో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాధవి, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, సివిల్ సప్లై శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు, రేషన్ కార్డుల లబ్ధిదారులు, ప్రజలు అభిమానులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సూర్య వార్తకు స్పందన గుబ్బడిగుచ్చతండాలో"హెల్త్ క్యాంప్"నిర్వహణ



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గుబ్బడిగుచ్చతండాలో ఇటీవల విషజ్వరాలు వ్యాపించడంతో సోమవారం సూర్య తెలుగు దినపత్రికలో ప్రచురితమైన"గుబ్బడిగుచ్చతండాలో లోపించిన పారిశుధ్యం"అనే కథనానికి ప్రభుత్వ అధికారుల తక్షణమే స్పందించి తండాలో సోమవారం"హెల్త్ క్యాంప్"నిర్వహించి ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేసి తగిన మందులు సలహా సూచనలు ఇచ్చారు.

## నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆగస్టు 3వ తేదిన యోగాసన పోటీలు

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 3వ తేదీ ఆదివారం రోజు జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్లో ఉదయము 9 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ జూనియర్స్ 10-14 సంవత్సరాలు జూనియర్స్ 14 - 18 సంవత్సరాలు, సీనియర్స్ 18 -28 సంవత్సరాలు, సీనియర్స్ %ూా% 28-35 సంవత్సరాలు, సీనియర్స్ %దీ% 35-45 సంవత్సరాలు, సీనియర్స్ %జ% 45-55 సంవత్సరాల వయస్సు ఉన్నవాళ్లు బాలికలు, బాలురు, వేరువేరుగా యోగ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఆసక్తి గల యోగాసన క్రీడాకారులు ఆగస్ట్ 2వ తేది సాయంత్రం 5 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. ఆధార్ కార్డు,బోనఫైడ్ తీసుకొని హాజరు కాగలరు. వివరాలకు శివప్రసాద్ 9550275255, శంకర్‌గౌడ్ 9000290029, సునంద 9963173289, శివకుమార్ 9391068764 లను సంప్రదించగలరు.

## గౌరారంలో ఘనంగా బోనాల పండుగ



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని గౌరారం గ్రామంలో సోమవారం సాయంత్రం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు, మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలు ఎత్తుకొని డప్పుల చప్పుల మధ్య ఊరేగింపు నిర్వహించారు, అనంతరం గ్రామ సమీప దూరంలోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకుని బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిక్ సాయాబ్ మల్లేష్ శ్రీను తిరుపతి రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు కోలేశ్వర్ రెడ్డి, యువకులు మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లుకు భూమీ పూజ : ఈవో భాస్కర్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి కేంద్రంలో నీ బారిగారి శివ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది సోమవారము తెలకపల్లి ఈవో భాస్కర్ భూమి పూజ చేసి ముగ్గు పోయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మల్లేష్ గౌడ్,%జూ% భాస్కర్ ,కొమ్ము అనిల్ కుమార్, మామిళ్లపల్లి రాజు,బారిగ రి మోహన్,ఉషన్న, రెడ్డపాకుల కిరణ్ ,కొమ్ము వినయ్, గడ్డమీది కృష్ణయ్య,రాములు,మరియు మెస్త్రిరల సంఘము సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన బిఆర్ఎస్వీబిఆర్ఎస్ నాయకులు



**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను సోమవారం బిఆర్ఎస్వి బిఆర్ఎస్ నాయకులు సందర్శించారు రాష్ట్రంలో పాఠశాల విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్న సంఘటన దృష్టిలో ఉంచుకొని మాజీ మంత్రి కేటీఆర్ స్పందించి ఆదేశాలు ఇవ్వడంతో పాఠశాలలను బిఆర్ఎస్, బి ఆర్ఎస్వి నాయకులు పరిశీలించినట్లు తెలిపారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మంచి భోజనం వడ్డించాలని ఉపాధ్యాయులకు వంట మనుషులకు సూచించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్ మాజీ సర్పంచ్ శీను వాసులు మన్యం నాయక్ బి ఆర్ ఎస్ వి మండల నాయకులు లాలూ నాయక్ మన్సూర్ మహేందర్ రమేష్ వెంకటేష్ తదితరులున్నారు.

## వైభంగా తొలి సోమవారం పూజలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** శ్రావణమాసం తొలి సోమవారం సందర్భంగా భక్తులు విశేష పూజలు నిర్వ హించారు.తొలి సోమవారం కావడంతో భక్తులు శివాల యాల్లో పరమ శివుడికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.జిల్లా కేంద్రం నారాయణపేట పట్టణంలోని లింగయ్య, భారంబావి శివా లయం, పట్టిబజార్ శివాల యం,మడి ఈశ్వరా లయం, బసవేశ్వర ఆలయల్లో భక్తులు ఉదయమే శివుడికి పాలాభి షేకం,బిల్వార్చన చేసి పూజలునిర్వహించారు.భక్తులతో శివాలయాలు కిటకిట లాడయి

## విఎచ్‌పి జిల్లా అధ్యక్షులుగా బందీగి సురేఖ



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులుగా బందిగి సురేఖ రాంబాబు నియమితులయ్యారు. ఈ మధ్యనే విశ్వహిందూ పరిషత్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాంబాబు ఆకస్మిక మరణం చెందిన విషయం తెలిసినదే. ఈయన మరణం తర్వాత కూడా డాక్టర్ రాంబాబు సతీమణి సురేఖ విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాల్లో పాల్గొంటూ వస్తున్నారు. డాక్టర్ రాంబాబు సైతం సుమారు నాలుగు నెలల పాటు చురుకుగా విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాలను నిర్వహించి జిల్లాలో మంచి పేరును తెచ్చుకున్నారు. ఈ మేరకు ఆయన స్థానంలో డాక్టర్ రాంబాబు సతీమణి సురేఖ రాంబాబును జిల్లా అధ్యక్షురా లిగా ప్రకటిస్తూ యాదగిరి గుట్టలో జరిగిన రాష్ట్ర ప్రాంత విశ్వహిందూ పరిషత్ సమావే శంలో పెద్దలు నిర్ణయం తీసు కున్నారు. తన భర్త ఆశయ సాధన కోసం కృషి చేస్తానని నారాయణపేట జిల్లాలో విశ్వహిందూ పరిషత్ ఉన్నతికి హిందూ ధర్మరక్షణ కోసం పాటుపడతానని ఈ సందర్భంగా సురేఖతెలిపారు.

## విద్యార్థికి తీవ్ర అస్వస్థత



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని యన్మన్ గండ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కోయిలకొండ మండలం,దమ్మయ్యపల్లి గ్రామానికి చెందిన సాత్విక యన్మన్ గండ్ల బీసీ బాలికల వసతి గృహంలో ఉంటూ చదువుకుంటుంది. సోమవారం ఉదయం సాత్విక పాఠశాలలో ఉండగా విపరీతమైన ఆయాసం రావడంతో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఉపాధ్యాయుల సహాయంతో తీసుకురావడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తక్షణమే స్పందించి విద్యార్థికి తగిన వైద్య సేవలు అందించి మెరుగైన వైద్యానికి జిల్లా ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు.ఇంత జరుగుతున్న విద్యార్థుల సంరక్షణ చూడవలసిన హాస్టల్ వార్డెన్ కు తెలియకపోవడం గమనార్హం.

## గ్రామ అభివృద్ధి కోసం కేటాయించిన ప్రభుత్వ ప్లాట్లలో అక్రమ కేటాయింపులు చేయవద్దు

**రేవల్లి మేజర్ న్యూస్ :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో ముంపు గురైన బండరాయి పాకుల గ్రామ నిర్వాసితులకు, ప్రభుత్వం ఆర్అండ్ఆర్ సెంటర్లలో ప్లాట్లు కేటాయించారు. అందులో గ్రామ అభివృద్ధి కోసం కొన్ని జీరో ప్లాట్లను ప్రభుత్వ స్థలాలుగా కేటాయించారు.కాగా నూతన గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న హెల్త్ సెంటర్ భవనం ముందున్న రెండు ప్లాట్లను, కొందరు రాజకీయ నాయకుల పలుకుబడితో ఓం ప్రకాష్ అనే వ్యక్తికి అక్రమంగా కేటాయించారు. అందువల్ల గ్రామ అభివృద్ధి కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలాలపై స్థానిక తహసిల్దార్ లక్ష్మీదేవి సమగ్ర విచారణ జరిపి, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సోమవారం తహసిల్దార్ లక్ష్మీదేవి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ నాలుగో వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ నాయ కులు భూమి పూజ చేశారు. లబ్ధిదారులు తమ స్థలాలకు ప్రత్యేక పూజలు చేసి ముగ్గు వేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని సొంతింటి కలని నిజం చేసిన రేవంత్ రెడ్డికి మంత్రి వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్, మున్సిపల్ వార్డు ఆఫీసర్ జీ ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంతలి శివకుమార్, శ్రీను, చిట్యాల తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 50 దరఖాస్తులను స్వీకరించిన నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిం చిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ దేవ సహాయం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. నేటి ప్రజావాణికి 50 దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారానికి పంపనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరిండెంట్లు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండలాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన శిక్షణ కలెక్టర్



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం శిక్షణ కలెక్టర్ ప్రణయ్ కుమార్ మండలాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు మండలంలోని ఆయా గ్రామాలలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు మండలంలోని ఆయా గ్రామాలలో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు మండలంలోని ఆయా గ్రామాల్లో పంటల సాగు అందుబాటులో ఉన్న ఎరువుల వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధనుంజయ గౌడ్ ఎంపీ ఓ లక్ష్మీ నరసింహ రాజు మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి ఏపీవో లక్ష్మారెడ్డి ఏపిఎం నిర్మల ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు

## రేపు గద్వాలకు మందకృష్ణ మాదిగ రాక

**- డాక్టర్.బిఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణకు పెద్ద ఎత్తున తరలిరండి**

**- ఎమ్మార్పీఎస్ మరియు ఎం.ఎస్.పీ అనుబంధ ప్రజా సంఘాలు**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** రేపు ఉదయం 11గంటలకు గట్టు మండలంలోని ముచ్చోనిపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హాజరై ఆవిష్కరిస్తారని ఎమ్మార్పీఎస్ మరియు ఎం.ఎస్.పీ, వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఎంఎస్ఎఫ్ అనుబంధ ప్రజా సంఘాలు ఓ ప్రకటనలో తెలిపారు. కావున రేపు జరగబోయే నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న రాజకీయ, ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కమిటీ మరియు గ్రామ పెద్దలు కోరారు.

## మల్దకల్‌లో ఆపరేషన్ ముస్కాన్ బృందం ఆకస్మిక పర్యటన



**మల్దకల్ మేజర్ న్యూస్:** మండలకేంద్రంలో సోమవారం ఆపరేషన్ ముస్కాన్ బృందం ఆకస్మిక పర్యటన చేసి బడికి రాని బడి బయట పిల్లలను తల్లిదండ్రులు విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. ఇందులో భాగంగా విద్యార్థులు వినోద్ కుమార్, అంజనేయులు ,వైష్ణవి, కార్తీక్, రేణుక, తిమ్మప్పల ఇండ్లను సందర్శించి వారి తల్లిదండ్రులకు విద్యార్థులను పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడాలని సూచించడమైనది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి సురేష్,ఆపరేషన్ ముస్కాన్ బృందం సభ్యులు ఎస్ఐ కేశవరావు, లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్ ,చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ టి రవి, కానిస్టేబుల్ రాజు ,చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ సరాగిణి, పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి ,జాకీర్ హుస్సేన్, నాగేశ్వరరావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మెదకు మండల సాహిత్య చరిత్ర రచయితకు అభినందనలు తెలిపిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన మల్యాల దేవి ప్రసాద్ రచించిన మెదకు మండల సాహిత్య చరిత్ర సంపుటిని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి కవి వనపట్ల.సుబ్బయ్య అందజేశారు. మన ప్రాంతానికి చెందిన మల్యాల దేవి ప్రసాద్ ఉర్దూ,హిందీ,తెలుగు భాషలో మహా పండితులు అని సాహిత్య చరిత్ర రచనలో మంచి నైపుణ్యం కలిగి ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలను మనకు అందించారని కొనియాడారు.సంఘ సంస్కర్త, సాంఘీక సాంస్కృతిక రంగాలలో విశేష కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,కవి బలరాం సార్, వనపట్ల. సుబ్బయ్య, శివశంకర్ గౌడ్, ఉపాధ్యాయులు కిరణ్, గౌడ్ నాయక్, చిట్యాల. రాము, సాయి ప్రసాద్, వడ్డే. శ్రీనివాసులు,అంజి నాయుడు, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించిన మండల స్థాయి బృందం



**మదనాపురం మేజర్ న్యూస్:** మండలంలోని ఎరువుల దుకాణాలలో మండల స్థాయి బృందం తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి గాయత్రి, పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ శేఖర్ రెడ్డి , రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరి పాల్గొన్నారు. ఎరువుల నిల్వ పుస్తకాలు మరియు భౌతికంగా అందుబాటులో ఉన్న యూరియా నిల్వలను పరిశీలించారు. ఎరువు వ్యాపారులకు క్రింద పేర్కొన్న మార్గదర్శకాలను అందజేశారు. యూరియా నిల్వ వివరాలను స్పష్టంగా ప్రదర్శించేలా బోర్డులు ఏర్పాటు చేయాలి. ఎరువుల గరిష్ట చిల్లర ధర (ఎం.ఆర్.పీ)ను బోర్డుపై స్పష్టంగా చూపించాలి. ఈ నియమాలను ఉల్లంఘించిన ఏదైనా సందర్భం తీవ్రమైన చర్యలకు దారితీస్తుందని అధికారుల వారు హెచ్చరించారు.

# మత్స్యకారుల అభివృద్ధికి చెరువులు కుంటలు మరమ్మత్తు చేపట్టాలి కబ్జాలు నివారించాలి

**- ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు మెట్టుకాడి ప్రభాకర్**



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ మండలములో బారీష్ తక్తాలోగల చెరువులు ఆక్రమణకు గురై ఇండ్ల ప్లాట్లు, వెంచర్లు వెలసి-చెరువులు కుంటలు మాయమైనాయని ప్రకృతి వనరుల సంరక్షనార్ధము చెరువుల నుండి లబ్ది పొందే మత్స్యకారుల జీవనభ్రుతి రక్షనార్ధము తగు చర్య నిమిత్తము ప్రజావాణిలో భాగంగా సోమవారం మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయిన కోరినట్లు మెట్లుకాడి ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. బారీస్ తక్తా మహబూబ్ నగర్ మండలం లో ఈక్రింద పేర్కొన్న విధంగా చెరువులు వాటి విస్తీర్ణములో ఉన్నాయని మోదం కుంట 39-32, ఎర్ర కుంట 7-13, మైల్ దేవరకుంట 13-03, బస్వాయి కుంట 9-23, మంగలి కుంట 6-25, తాటి కుంట 15-29, కొత్తకుంట14-15, కొప్పులవాని కుంట14-14, కూరల గడ్డ కుంట 2-11, అమ్మ సముద్రం 6-05, గురిమిల్ల కుంట 5-24, ఎల్లారెడ్డి కుంట 11-07, మొత్తం విస్తీర్ణం 131.01, పై పేర్కొన్న కుంటలు చాలావరకు ఆక్రమణకు గిరియై ఇండ్ల ప్లాట్లు, వెంచర్లు, చెరువులు కుంటలు మాయమవుచున్నాయని, ఇట్టి విషయమున భాదితులు మరియు సామాజిక శ్రేయోభిలాషులు పత్రికా ప్రకటన ద్వారా ఫిర్యాదుల ద్వారా అధికారులకు తెలియజేసామని అయినను తగినన్ని చర్యలు చేపట్టలేదని. కావున ఇట్టి అంశమును సంభందిత అధికారులచే సమగ్ర విచారణ జరిపించి, వనరుల సంరక్షణ మరియు చెరువుల ద్వారా జీవనం సాగించే మత్స్యకారుల ( ముదిరాజ్‌ల) భవిష్యత్తుకు తగుచర్య గైకొని తగు న్యాయము చేకూర్చాలని కలెక్టర్ కోనట్లు తెలిపారు. మత్స్యకారుల అభివృద్ధికై చెరువుల మరమ్మత్తు వెంటనే చేపట్టాలనీ, చెరువులను కుంటలను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని మహబూబ్నగర్ జిల్లాలో మత్స్యకారుల అభివృద్ధి కోసం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్కు అందచేశారు. పెండింగ్లో ఉన్న ఎఫ్సిఎస్ సంఘాల రిజిస్ట్రేషన్, బిఎఫ్సిఎస్, ఎఫ్సిఎస్లకు నిర్ణీత కాలంలో ఎన్నికలు నిర్వహించాలన్నారు. 5 సంవత్సరాలు కాల పరిమితి. పూర్తైన డి ఎఫ్ సి ఎస్, ఎఫ్సిఎస్ సంఘాలకు కో-ఆపరేటివ్ సొసైటీ నిభందనల ప్రకారము ఎన్నికలు తక్షణమే నిర్వహించాలనీ డిమాండ్ చేశారు. యువతకుచే మార్కెటింగ్, పెట్టుబడి రుణాలను ఇవ్వాలని, మత్స్యకార యువతకు విలువ పె ఉత్పత్తుల తయారీకై శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ ను కోరినట్లు ఆయన తెలిపారు.

## గ్రామాల్లో కమ్యూనిటీ హాల్‌లను ఎవరు శుభ్రం చేయాలి ?



**పెద్దకొత్తపల్లి. మేజర్‌న్యూస్:** మండలం లోని 25 గ్రామపంచాయతీలో ఉన్నకులాలకు సంబంధించిన కమ్యూనిటీ హాల్స్‌ను శుభ్రం చేసేవారు లేక పూర్తిగా చెత్తాచెదారంతో నిండి పేరుకు మాత్రమే కమ్యూనిటీ హాల్‌గా దర్శనమిస్తున్నాయని మండల ప్రజలుఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కులాలకు శాంక్షన్ చేసి నిర్మించి వదిలిపెడుతున్నారు తప్ప వాటిని వినియోగించడం లేదని చర్చించుకుంటున్నారు. గ్రామపంచాయతీలకు కమ్యూనిటీ హాల్స్ ను అప్ప చెప్పడం ద్వారా ప్రతిరోజు శుభ్రం చేస్తూ ఉపయోగించుకోవడానికి అనువుగా ఉంటుందని ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల ద్వారా గ్రామంలోని కమ్యూనిటీ హాల్స్ ను శుభ్రం చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. శుభ్రత ఏ కాదు అన్ని కుల సంఘాల నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి నిర్మించిన భవనాలను వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం ఆవశ్యకత ఏమిటో అన్ని వర్గాల ప్రజలకు అర్థమయ్యే విధంగా గ్రామపంచాయతీలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. కమ్యూనిటీ హాల్స్ నిరుపయోగంగా మారకుండా ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకొని అన్ని కుల సంఘాలతో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ప్రజలు వాడుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. గ్రామపంచాయతీ సెక్రెటరీ పర్యవేక్షణ ఉండే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నారు. కమ్యూనిటీ హాల్స్ లో పేపర్, వాటర్, బెంచీలు ఏర్పాటు చేస్తే సంఘం మీటింగ్‌లు నిర్వహించు కునేటప్పుడు అణువుగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు యువత ఖాళీ సమయాలలో కమ్యూనిటీ హాల్స్ లో పేపర్ చదువుతారని అందుకు అనుగుణంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, సంచరిస్తున్న విషసర్పాలు





**రేవల్లి మేజర్ న్యూస్ :** నాగపూర్ గ్రామా పంచాయితీ పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలలో విచ్చల విడిగా పిచ్చి మొక్కలు, కలుపు మొక్కలు, ముళ్ళ చెట్లు వేపుగా పెరగడంతో వాటిలో విష సర్పలు, గడ్డి దొమలు, విజ్రుంభీస్తూ పరిసర ప్రాంతాల ప్రజల కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని, బిసి కాలని వాసులు ఆవేదన వ్యక్త్యం చేస్తున్నారు. కొన్నిమొక్కలు కారణంగా ఉబ్బసం వ్యాదులు, శ్వాసకోశ వ్యాదులు, డెంగీ, మలేరియా లాంటి విషజ్వరాలు వస్తున్నాయని వాపోయారు. విష సర్పాలు తిరుగుతున్నాయని, కొన్ని సమయాలలో అవి ఇంటిలోకి వస్తున్నాయని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని అందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్ష కాలం నేపథ్యంలో ప్రజలు రోగాలు బారిన పడకుండా ఉండే విధంగా గ్రామ పంచాయితీ అధికారులు ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కాలని వాసులు కోరుతున్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన మండల అధికారులు

**- రైతులకు నాణ్యమైన ఎరువులను అందించాలి : ఏవో హైమావతి**



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో సోమవారం మండల వ్యవసాయశాఖ అధికారి హైమావతి, డిప్యూటీ తాసిల్దార్ అనురాధ మరియు ఎస్సై రామకృష్ణ పలు ఎరువుల దుకాణాలలో తనిఖీ నిర్వహించడం జరిగింది. ఎరువుల స్టాక్ బోర్డును, ఎరువుల స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్కులను పరిశీలించారు.ఆధార్ కార్డు ఆధారంగా ఎరువులను విక్రయించాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులను వెంటనే ఈపాస్ మిషన్ లో పొందుపరచాలని వారు సూచించారు. రైతులకు నాణ్యమైన చెరువులను పురుగుమందులను అందజేయాలని తెలియజేశారు. డీలర్లు ఎరువులు, పురుగుమందులు, విత్తనాల స్టాక్ బోర్డులను రైతులకు కనబడే విధంగా ప్రదర్శించాలని సూచించారు. రైతులకు నాణ్యతలేని ఎరువులను గాని పురుగుమందులను గాని అమ్మిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు.

## ఉచితంగా 173 చెస్ బోర్డుల పంపిణీ



**హన్వాడ, మేజర్‌న్యూస్:** పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం చెస్ నెట్వర్క్ టీం ఆధ్వర్యంలో హన్వాడ మండల పరిధిలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 173 చదరంగం బోర్డులతో పాటు చెస్ పుస్తకాలు కూడా పంపిణీ చేయడం జరిగింది. పాలమూరు ఎన్నారై ఫోరం కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచన దృక్పథం మెరుగు పరుస్తుంది మేధాశక్తి పెరుగుతుంది. ఈ ఆట ద్వారా గెలుపోటములు తెలుస్తుంది. పాలమూరు ఎన్నారై ఫోరం వ్యవస్థాపకులు రవి మే రెడ్డి, చెస్ నెట్వర్క్ టీం సుధీర్, సంజయ్, హరిరాజ్, రాజన్న, కిరణ్ ఈ కార్యక్రమంలో పాలమూరు ఎన్నారై ఫోరం కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి, చెస్ కోచ్ ఆనంద్ బాబు మాట్లాడుతూ చెస్ ఎలా ఆడాలి, జీవితంలో ఏ విధంగా స్వీకరిస్తాము, గెలుపు-ఓటమిల గురించి ఈ ఆట ద్వారా తెలుస్తుంది. మండల విద్యాధికారి గోపాల్ నాయక్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం జీవితానికి చదువు ఒకటి ఆధారం ఉండకుండా ప్రతి క్రీడారంగంలో మనదంటూ ఒక ప్రత్యేక స్థానం ఉండాలని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. చదరంగం బోర్డులను స్పాన్సర్స్ రాఘవేంద్ర, సుంకి రెడ్డి (యుయస్ఏ) ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి కిష్ట నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేటట్లు చూడాలి

### - ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. సంధ్యా కిరణ్



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పేరు పరిధిలోని జమ్మిచేడు సబ్ సెంటర్ ను ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. జె. సంధ్య కిరణ్ సందర్శించారు. 36 సబ్ సెంటర్ రికార్డ్స్, ఆశా రికార్డులపై వారికి అవగాహన కల్పించారు. ముఖ్యంగా అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కలిగి ఉండాలని, గ్రామాలలో ఉన్న గర్భిణీ స్త్రీల హిమోగ్లోబిన్ పర్సంటేజ్ 10నుండి 12 గ్రాములు ఉండేటట్టు చూసుకోవాలని సూచించారు. ప్రతి గర్భిణీ పిహెచ్సి, సబ్ సెంటర్ జిల్లా ఆసుపత్రి నందు డెలివరీలకు తీసుకొని వెళ్లాలని, మెంటల్ హెల్త్, వెల్డర్లీ కేర్, ఎన్సిడి ఫాలోప్స్, సర్వేకల్ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్, చేపించాలని సిబ్బందికి తెలిపారు. త్వరలో ఎన్సిడి స్క్రీనింగ్ మొదలవుతుందని విహెచ్ఆర్ రిజిస్టర్ నందు 30o ఉన్న ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ నిర్వహించాలని తెలిపారు. జిల్లా ఎన్సీడీ సమన్వయ కార్యకర్త శ్యాంసుందర్ ఎం.ఎల్.హెచ్.పి. ప్రేమలత,మరియు ఏఎన్ఎం శోభరాణి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న జ్ఞాన సరస్వతి కోచింగ్ సెంటర్‌కు షోకజ్ నోటీసులు జారి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి శ్రీ జ్ఞాన సరస్వతి కోచింగ్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కోచింగ్ సెంటర్ ముందు ఎస్ఎఫ్ఐ పిడిఎస్యు గిరిజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బయటాయించిన విద్యార్థి నాయకులు ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి పవన్ కుమార్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు వసతులు కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థుల చదువులతో కోచింగ్ సెంటర్లు బిజినెస్ చేస్తున్నాయని అన్ని తెలిసినా కోచింగ్ సెంటర్ల పై పర్యవేక్షణ లేకుండా విద్యాధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు తక్షణమే కోచింగ్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయగా మండల విద్యాధికారి మద్దిలేటి కోచింగ్ సెంటర్‌ను సందర్శించి రికార్డులను, కోచింగ్ సెంటర్ అనుమతులపై ఆరా తీయడం జరిగింది. జ్ఞాన సరస్వతి కోచింగ్ సెంటర్ యాజమాన్యానికి షోకాస్ నోటీసులను జారీ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, మహేష్, ప్రవీణ్, పిడిఎస్యు నాయకులు అనిల్, స్వామి, రాఘవేంద్ర, యశ్వంత్ బంజారా గిరిజన విద్యార్థి సంఘం నాయకులు శివ, చరణ్, రాము,వినోద్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో లింగాల విద్యార్థినుల ప్రతిభ





**లింగాల,మేజర్ న్యూస్:** వెన్నుతట్టి ప్రోత్సహించాలే గాని ఏ రంగంలోనైనా రాణిస్తామని నిరూపించారు నల్లమల అటవీ ప్రాంతంలోని మండల కేంద్రమైన లింగాలకు చెందిన బాలికలు. కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియాలో భాగంగా తెలంగాణ రాష్ట్రస్థాయి బాలికల విభాగంలో ఆస్మిత కిక్ బాక్సింగ్ 2025-26 లో ఇద్దరు బాలికలు అత్యుత్తమ ప్రతిభ కనబరుచుతూ బంగారు, రజతం పథకాలను సాధించి సత్తా చాటడం పట్ల పలువురు సోమవారం లింగాలలో జరిగిన కార్యక్రమంలో హర్షం వ్యక్తం చేశారు.శని,ఆదివారం రెండు రోజులపాటు కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియాలో భాగంగా ఇండోర్ స్టేడియం బ్యాట్మెంటన్ హాల్, ఎల్బీ స్టేడియం బషీర్ బాగ్,హైదరాబాద్‌లో జరిగిన బాలికలకు రాష్ట్రస్థాయి అస్మిత కిక్ బాక్సింగ్ 2025-26 పోటీల్లో స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న రష్మిక 26 కేజీల చిల్డ్రన్స్ ఫైట్ విభాగంలో ప్రవీణ్యం కనబరుచుతూ మొదటి స్థానం నిలిచి బంగారు పతాకాన్ని సాధించింది. దారారం గ్రామానికి చెందిన నాలుగవ తరగతి విద్యార్థిని దీక్షిత భాయ్ 30 కేజీల చిల్డ్రన్స్ ఫైట్ విభాగంలో ప్రతిభ కనబరుచుతూ రెండవ స్థానం పొంది రజత పథకాన్ని కైవసం చేసుకుంది. తెలకపల్లి శాంతినికేతన్ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న లింగాలకు చెందిన హర్షిత 37 కిలోల యూత్ ఫైట్ విభాగంలో పాల్గొని ప్రశంసా పత్రాన్ని పొందింది. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి ఆత్మ రక్షణ క్రీడగా ప్రసిద్ధి చెందిన కిక్ బాక్సింగ్‌లో శిక్షణ ఇస్తూ మెలుకువలు నేర్పిస్తున్న కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మాస్టర్ ముఖేష్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించి ఈ ప్రాంతానికి గర్వకారంగా నిలిచిన బాలికలను అభినందించారు. విద్యతోపాటు కిక్ బాక్సింగ్ రంగం రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థినీలు భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి ఉన్నత శిఖరాలకు చెరుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు సూచించారు. అభినందించిన వారిలో ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ ,బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్ఎం మంగమ్మ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ తదితరులు ఉన్నారు.

## అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల పోస్టర్ ఆవిష్కరణ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ఐటీఐలను టెక్నాలజీ హబ్లుగా మార్చి, యువతకు నైపుణ్య శిక్షణను అందిస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు భవిష్యత్‌కు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలోని తమ ఛాంబర్ నందు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐలు ఆధునిక టెక్నాలజీ కేంద్రాలుగా మారుస్తోందని తెలిపారు. టాటా టెక్నాలజీస్ సహకారం మరియు ప్రముఖ ఇండస్ట్రీల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు యువతకు నైపుణ్యాన్ని నాణ్యతతో కలిపి అందిస్తున్నాయని తెలిపారు. సాధారణ ఐటీఐలతో పోలిస్తే, ఇవి పూర్తిగా ఆధునిక మౌలిక వసతులతో, ప్రపంచ స్థాయి ల్యాబ్‌లు మరియు ఇండస్ట్రీ 4.0మెషినరీతో రూపొందించబడ్డాయని తెలిపారు. అత్యాధునిక యంత్రాలపై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్ లభిస్తోందని తెలిపారు. నిపుణులైన ట్రైనర్ల పర్యవేక్షణలో శిక్షణ జరుగుతుందని అన్నారు. విద్యార్థులు విద్యను పూర్తిచేసిన వెంటనే టాప్ కంపెనీల్లో ప్లేస్‌మెంట్ సపోర్ట్ లభిస్తోందని, ఉద్యోగ అవకాశాలు మాత్రమే కాకుండా, సొంతంగా వ్యాపారాన్ని ప్రారంభించగలగే విధంగా కోర్సులు రూపొందించబడ్డాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటీసీ కేంద్రాలు పనిచేస్తున్నాయని, వీటిలో మొత్తం 11,132 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.వచ్చే విద్యా సంవత్సరానికి మరో 46 కేంద్రాలు ప్రారంభించబోతున్నారాని తెలిపారు.మొత్తం 111 ఏటిసిఎస్ ఏర్పాటుకు ప్రభుత్వం రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. అయితే సీట్లు పరిమితంగా ఉన్నందున, ఎంపికలు స్టేజ్ వారీగా జరుగుతున్నాయి. సీట్లు పరిమితంగా ఉండటంతో అడ్మిషన్లు వేగంగా జరుగుతున్నాయి, కాబట్టి ఆసక్తి గలవారు https://iti.telangana.gov.in వెబ్సైట్‌కు దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలు కోసం 080 6943 4343 సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ లేబర్ కమిషనర్ మహేష్ కుమార్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ కలీం తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనుగెలిపించుకుందాం



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు. సమిష్టంగా పనిచేసి స్థానిక ఎన్నికల్లో గెలుపు సాధించాలని. కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగారపు బీచుపల్లి యాదవ్ మరియు మాజీ జెడ్పీటీసీ డాక్టర్ పిజె బాబు అన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం. సోమవారం కొత్తకోట మండలం వడ్డెవాట, తాండాలలో గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంస్థలు కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు నాగారపు బీచుపల్లి యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామ నాయకులను కార్యకర్తలను కలుపుకొని. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలని చూసించారు. మాజీ జెడ్పిటిసి డాక్టర్ పీజే బాబు మాట్లాడుతూ. ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే ధుసూదన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించుకునే దిశగా పనిచేయాలని అన్నారు. మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ ఎస్. జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. మాజీ ఎంపీటీసీ ఉదరి వెంకటన్న వర్ధంతి సందర్భంగా కుమారుడు విష్ణు విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో... కొత్తకోట టౌన్ ప్రెసిడెంట్ అరుణ శ్రీనివాస్ , జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ,బోయెజ్ , చర్లపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి , రావుల కర్ణాకర్ రెడ్డి , మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుంత రమణ , భాను ప్రకాశ్ రెడ్డి, భూపని రాజు, శ్రీనివాసులు, అడ్వకేట్ మునగారి కృష్ణ, మండ్ల తిరుపతయ్య, బలరాం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యోగాసన అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగాసన పోటీలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 2న ఆదివారం రోజు ఉదయం 9 .00 గంటలకు నారాయణపేట సిటిజన్స్ క్లబ్ యోగా సెంటర్‌లో యోగాసన పోటీలు నిర్వహించబడునని పతంజలి యోగసమితి జిల్లా అధ్యక్షులు కే.సురేష్, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.ఈ యోగా పోటీలు సబ్ జూనియర్ పది నుంచి 14 ఏళ్ల వయస్సు, జూనియర్14 నుంచి 17 ఏళ్లు,సీనియర్ 18 నుంచి 28 ఏళ్లు,సీనియర్ ఏ 28 నుంచి34 ఏళ్లు,సీనియర్ బి 35 నుంచి 45 ఏళ్లు,సీనియర్ సి 45 నుంచి 55 ఏళ్ల గ్రూపులలో బాల బాలికలకు వేరువేరుగా నిర్వహించబడునని తెలిపారు. ట్రెడిషనల్, ఆర్టిస్టిక్, సింగల్ ప్రేయర్, రిథమిక్ యోగా ప్రేయర్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల యోగా క్రీడాకారులు ఆధార్ కార్డు బోనఫైడ్‌లతో హాజరు కాగలరని వయసు ఆధారంగా పోటీలు నిర్ణయించబడుననీ తెలిపారు.

## వైభవంగా నాగదేవతల పునఃప్రతిష్టాపన



**మాగనూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో సోమవారం నాగ దేవతలు పునః ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆనంతరం వేద మంత్రోచ్చారణ మధ్యన శాస్త్రోక్తంగా నాగదేవతలను ప్రతిష్టించి వేద పండితులు కిష్టాయా చారి సంప్రోక్షణ చేసి ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ప్రతిష్టాపన వేడుకల్లో ఆలయ పూజారి ప్రభు, ఆలయ కమిటీ అధ్యక్షులు రమేష్ గౌడ్ కోశాధికారి కే కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ ,మాజీ సర్పంచ్ రాజు గ్రామ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఉజ్జల్లి వెంకటయ్య, కమ్మరి దేవేంద్రప్ప, మ్యాకలి నరేష్, శరణప్ప, భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

## పర్యావరణ సమతుల్యత ప్రతీ ఒక్కరి బాధ్యత



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** కౌన్సిల్‌ఫర్‌గ్రీన్ రేవల్యూషన్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో జడ్పీఎచ్ ఎస్ ఊట్కూర్ పాఠశాల ఆవరణలో జనరల్ ప్లాంటేషన్‌లో భాగంగా (సీజీఆర్) వారు అందించిన పలురకాల పండ్ల మొక్కలు, నీడనిచ్చే మొక్కలను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల ప్రహరీ చుట్టూ మొక్కలు నాటడం జరిగింది సీజీఆర్ సంస్థ వాలంటర్స్ బాలాంజనేయులు, మాట్లాడుతూ ఎంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రామ్ లో భాగంగా పాఠశాల కేంద్రంగా అనేక కార్యక్రమాలు చేస్తున్నామని, ప్రకృతిని కలుషితం కాకుండా కాపాడడం మనందరి భాద్యత అని ప్రతీ ఒక్కరు ఒక మొక్కనైన నాటాలని పర్యావరణ సమత్తూల్యత దెబ్బతినకుండా విద్యార్థులకు పలు సూచనలు చేశారు జీవకోటి మనుగడకు మొక్కల పెంపకం ఎంతో అవసరం అని, మొక్కలు పెట్టడం తో పాటుగా వాటిని సంరక్షించడానికి తరగతికి ఒక గ్రూప్ చేసి ఎర్త్ లీడర్స్‌గా కేటాయించి వారికి మొక్కల సంరక్షణ బాధ్యత ను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎచ్‌మ్ కుసుమ, సైన్స్ టీచర్ వెంకటేష్, గణప, ఫజల్, మాట్లాడుతూ సీజీఆర్ వారు తమ స్కూల్‌ను ఎంపిక చేసుకొని కార్యక్రమాలు నిర్వహించడాన్ని ప్రశంశించారు.

## మైనర్లను పనిలో పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తాం

### - ఆపరేషన్ ముస్కాన్ ఎస్ఐ కృష్ణయ్య



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** 18 సంవత్సరాలలోపు పిల్లలతో పనులు చేయించుకుంటున్న యజమానులపై కేసులు నమోదు చేసినట్లు ముస్కాన్ ఎస్సై కృష్ణయ్య తెలిపారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సాయి బైక్ మెకానిక్ షాప్ లో 15 సంవత్సరాల బాల కార్మికులతో బైకు మెకానిక్ చేస్తుండగా ఆపరేషన్ ముస్కాన్ టీం సభ్యులు అట్టి బాలుడిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి యజమాని పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా వెల్డింగ్ షాప్ లో పనిచేస్తున్న ఓ బాల కార్మికునికి విముక్తి కల్పించి యజమాని పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం అట్టి పిల్లలను నాగర్ కర్నూల్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి కౌన్సిలింగ్ నిర్వహించి తల్లిదండ్రులకు అప్పగించారు, ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ వై లక్ష్మణరావు, సభ్యులు ఎల్లప్ప, లక్ష్మయ్య, లేబర్ ఆఫీసర్ జూనియర్ అసిస్టెంట్ సప్తగిరి, చైల్డ్ హెల్ప్ లైన్ మల్లీశ్వరి, కోనేరు ఎన్జీవో ఏరియా కోఆర్డినేటర్ ఏం శ్రీనివాస్ యాదవ్, పోలీస్ సిబ్బంది రమణ, విజయక్రాంతి, జయమ్మ, అలివేల, తదితరులు ఉన్నారు.

## నేడు పేటలో మంత్రి, ఎమ్మెల్యేచే రేషన్ కార్డుల పంపిణీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండల,పట్టణ లబ్ధిదారులకు ఈ నెల 29న కొత్త రేదన్ కార్డులు పశు సంవర్ధక మత్స్య శాఖమంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి, నారాయణపేట నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేస్తున్నట్లు తహశీల్దార్ అమరేంద్ర కృష్ణ తెలిపారు. ఉదయం 10. 00 గంటలకు పట్టణంలోని ఎస్ ఆర్ గార్డెన్ లో లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తాసిల్దార్ తెలిపారు.

# డబల్ బెడ్ రూమ్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు



**పాలమూరు మేజర్ న్యూస్:** దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్ కాళీ లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు డిమాండ్ చేశారు. సోమవారం డబల్ బెడ్ రూమ్ కాలనీ సమస్యలపై సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీ ప్రజల సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేలో పలు సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. గత ప్రభుత్వం పేదలకు దివిటిపల్లిలో నిర్మించిన డబల్ బెడ్రూం ఇండ్ల లో ఉండడానికి కనీస సౌకర్యాలు లేక ఎన్నో ఇబ్బందుల గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన దారుల్లో మాత్రం సిసి రోడ్లు వేశారని, ఇండ్ల మధ్య సిసి రోడ్లు వేయకుండా వదిలేయడంతో వర్షపు నీరు, మట్టి, బురద,రాళ్లు ఇండ్ల ముందు చేరి నడవడానికి వీలు లేకుండా మారిందన్నారు. భూమిని చదును చేయకుండా ఇండ్లను నిర్మాణం చేశారని, ఎత్తుగా ఉన్న ఇండ్ల మురుగునీరు, కింది వైపున్న ఇండ్ల వైపు పారి, దోమలు, ఈగలు, విషపురుగుల సంచారంతో ప్రజలు రోగాలు బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు వందల మంది పైగా మహబూబ్ నగర్, జడ్చర్ల, పట్టణాలకు కూలీ పనులకు వెళ్తారని కానీ, రెండు వైపుల నుండి వెళ్లడానికి రోడ్డు మార్గం సరిగా లేదన్నారు. కాలి నడకన వెళ్లడానికి రైల్వే ట్రాక్ కింద రోడ్డు మార్గం వెళ్లడానికి వీలు లేకుండా పొందని , నీరు బురద నిలవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. తక్షణమే రైల్వే స్టేషన్ నుండి డబల్ బెడ్ రూమ్ మార్గం వరకు సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారి నుండి డబల్ బెడ్ రూమ్ కాలనీ కమాన్ వరకు రోడ్డు ఏర్పాటు చేయాలని, ఇంటర్నల్ సిసి రోడ్లు వేయాలని, పాడైపోయిన మురుగు కాలువ పైపులైన్ లో కొత్తవి వేయాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని, చెడిపోయిన బోరు మోటరు బాగు చేయాలని , స్థానికంగానే రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చిన్నపిల్లలు బాలింతలు,గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి సెంటర్, ప్రైమరీ పాఠశాల ఏర్పాటు చేయాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ విజయేంద్ర బోయికి అందజేశారు. కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి ఐక్యవేదిక, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్ ,సిపిఎం జిల్లా నాయకులు కిల్లె గోపాల్,పట్టణ కార్యదర్శి చంద్రకాంత్, జిల్లా కమిటీ సభ్యులు రాజ్ కుమార్, కమర్ అలీ, సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు పద్మ నాయకులు ఆది విష్ణు, జాంగిర్, నవాబ్ ఖాన్, భాను ప్రసాద్, నర్సింలు, కళాకారుడు బాల్చందర్ మంగమ్మ, మునిరా లక్ష్మి, కృష్ణవేణి, అనసూయ, దివ్య రాణి లక్ష్మి, రాజు, వేణు, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

### - బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి



**వెల్దండ మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి .అన్నారు సోమవారం మండల కేంద్రంలోనీ ఆకృతి గార్డెన్లో ఏర్పాటుచేసిన మండల బిజెపి కార్యకర్తల సమావేశం. మండల అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తల్లోజు ఆచారి. హాజరై మాట్లాడుతూ. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రచించేందుకు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను దేశ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో. బిజెపి తాలూకా ఇన్చార్జ్ శేఖర్ రెడ్డి. సింగల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి. జిల్లా నాయకులు. దుర్గాప్రసాద్. నరసింహ. జంగయ్య యాదవ్. కృష్ణారెడ్డి. బాలస్వామి. చక్రవర్తి గౌడ్. శ్రీనివాస చారి. మోహన్ రెడ్డి. దేవేందర్. రామస్వామి. శ్రీశైలం. విష్ణు గౌడ్. సత్యనారాయణ. రాములు. రవికుమార్. వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులను వారి వారి జిల్లాలోనే చదువుకొనుటకు అనుమతి ఇవ్వాలి

### - కలెక్టర్‌కి వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ ప్రజాసంఘాల నాయకులు



**ఐజ మేజర్‌న్యూస్:** ఈవిద్యా సంవత్సరం తెలంగాణ రాష్ట్రం అన్ని గురుకుల విద్యాలయాలలో ఈ విద్యా సంవత్సరం ప్రకటించిన ఐదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ వారికి సీట్లను వేరే జిల్లాలకు అనగా సుమార్ ఐదు వందల కిలోమీటర్లు కు పైనే వేయడం వల్ల అక్కడి వాతావరణము పరిస్థితులు అనుకూలించనందు వల్ల చాలామంది విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఆందోళన గురవుతున్నారు. ముఖ్యంగా ఐదవ తరగతి విద్యార్థులు చాలా మంది వారి స్కూళ్లకు వెళ్లడం లేదు. ఇట్టి విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాం. కనుక ఇట్టి విషయాన్ని పై అధికారులకు తెలిపి మానవతా దృక్పథంతో ఆలోచించి విద్యార్థులకు వారి వారి జిల్లాలోనే సీట్లు కేటాయించి వారియొక్క విద్యాభివృద్ధికి తోడ్పడగలరని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసి సత్వరమే మార్చుకొనుటకు అనుమతి ఇవ్వవలసిందిగా కోరుచున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కోళ్ల మహేష్, మంద సత్యం, నాగర్ దొడ్డి వెంకట రాములు, ప్రజా సంఘ నాయకులు నరసింహ,అతుకుర్ రహిమాన్, యునుస్, షరీఫ్, స్వాగతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు హైయ్యర్ పెన్షన్ అమలుపరచండి

### - అధ్యక్షుడు రాజసింహుడు



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు హైయ్యర్ పెన్షన్‌ను వెంటనే అమలు పరచాలని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ఫోరం అధ్యక్షుడు రాజసింహుడు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎనుగొండలోని చైతన్య సెంట్రల్ స్కూల్‌లో పీఎఫ్ సమస్యలపై ఏర్పాటు చేసిన సదస్సులో పీఎఫ్ నోడల్ ఆఫీసర్ శ్రీలత రెడ్డి కి వినతిపత్రాన్ని సమర్పించి మాట్లాడారు. పీఎఫ్ కార్యాలయం నుండి జారీచేసిన డిమాండ్ నోటీసుల ప్రకారం అనేక మంది ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు లక్షలాది రూపాయలు వడ్డీలకు తెచ్చిడీడీల రూపంలో పీఎఫ్ కార్యాలయంకు సమర్పించి 6 నెలలు దాటినా ఇంతవరకు హైయ్యర్ పెన్షన్ అమలు పరచలేదని, ఎరియర్స్ చెల్లించలేదని ఆయన వాపోయారు. తెచ్చిన అప్పులకు వడ్డీ లు కట్టలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వెంటనే హైయ్యర్ పెన్షన్ అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీఎఫ్ సెక్షన్ సూపర్వైజర్ శరత్, విశ్రాంత ఉద్యోగులు భగవంతు, నర్సింహులు, యాదయ్య, గోపాల్, చక్రధర్, గౌస్, రాములు, శ్రీనివాసులు పాల్గొన్నారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు హైయ్యర్ పెన్షన్ అమలుపరచండి.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి



**కోడేరు, మేజర్ న్యూస్ :** వికలాంగులకు రాబోయే స్థానిక సంస్థల్లో ఛత్తీస్గడ్, రాజస్థాన్ మరియు తమిళనాడు రాష్ట్రాల్లో మాదిరిగా ప్రాతినిధ్యం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని ఎమ్మార్వో విజయ్ కుమార్ కు సోమవారం స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ కోడరు ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ వినతిపత్రంలో గ్రామపంచాయతీలు మండల పరిషత్తులు మరియు జిల్లా పరిషత్తులలో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. పాలన వ్యవస్థలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా వికలాంగుల అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు అవుతాయని, ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లారు. వికలాంగులు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పొందితే రాజీవ్ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, వికలాంగుల పెన్షన్లు, తదితర పథకాలు కోటా ప్రకారం పూర్తిస్థాయిలో వికలాంగులకు అందుతాయని వికలాంగులు ప్రత్యక్షంగా పాలన వ్యవస్థలో భాగస్వాములు కావడం వల్ల తమ అధికారులకు స్పష్టంగా తెలియజేయగలరని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం అవుతున్నందున తక్షణమే నిర్ణయం తీసుకొని స్థానిక సంస్థల్లో నామినేటెడ్ ద్వారా వికలాంగులను నియమించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ ఎమ్మార్వో మరియు సీనియర్ అసిస్టెంట్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కోడేరు మండల కన్వీనర్ బి.రాముడు, అచ్యుత్, కార్తీక్, బాలు, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి
### వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా నాగర్‌కర్నూల్ జిల్లా మహిళ అధ్యక్షురాలు ములె నారాయణమ్మ

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** వికలాంగులకు రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల్లో ఛత్తీస్ ఘడ్, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాలలో మాదిరిగా ప్రతినిత్యం కల్పించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా నాగర్ కర్నూల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ములె నారాయణమ్మ డిమాండ్ చేశారు. వికలాంగులకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ములె నారాయణమ్మ ఆధ్వర్యంలో కొల్లాపూర్ నియోజక వర్గంలో కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాసిల్దార్, మండలపరిషత్ అభివృద్ధి అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్, గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లాపరిషత్తులలో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. పాలన వ్యవస్థలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారానే వికలాంగుల అభివృద్ధికి, అవసరమైన సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు అవుతాయని అన్నారు వికలాంగులు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పొందుతే రాజీవ్ యువవికాసం, ఇందిరమ్మ ఇండ్లు, వికలాంగుల పెన్షన్లు, తదితర పథకాలు కోటా ప్రకారం పూర్తి స్థాయిలో వికలాంగులకు అందుతాయని అన్నారు. వికలాంగులు ప్రత్యక్షంగా పాలన వ్యవస్థలో భాగస్వాములు కావడం వల్ల తమ సమస్యలను అధికారులకు స్పష్టంగా తెలియజేయగలరని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం అవుతున్నందున తక్షణమే నిర్ణయం తీసుకుని 2016 చట్టం ప్రకారం మున్సిపల్ స్థానిక సంస్థల్లో నామినేటెడ్ ద్వారా వికలాంగులను నియమించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజక అధ్యక్షుడు బండి కశన్న, కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, రాఘువేందర్, జిజిపాష, మాధవి, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లెలోని చెరువు అలుగు పునర్నిర్మాణం పనులు వెంబడే చేపట్టలి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మల్లెలోని చెరువు అలుగు పునర్నిర్మాన పనులు వెంటనే చేపట్టాలని ఏవో సుధారాణి , ఇరిగేష ఏ ఈ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం అఖిల భరత ఐక్య రైతు సంఘం నాయకులు యాదగిరి మాట్లడుతూ గతంలో అధిక వర్షాలు పడడంతో ఇరిగేషన్ రెవెన్యూ అధికారుల ఆదేశాలతో అలుగును తొలగించడం జరిగింది. అలుగు తొలగించడంతో చెరువు లోని నీరు మొత్తం కూడా బయటికి పోవడం జరిగింది ప్రస్తుతం అలుగు పనులు చేపట్టకపోవడంతో వర్షాలకు నీరు చెరువులోకి వెళ్లి బయటకు పోవడం జరుగుతుంది కాబట్టి వెంటనే ఈ అలుగు పనులు చేపట్టాలన్నారు కార్యక్రమంలో ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య పై సబ్ స్టేషన్ ముందు బిఆర్ఎస్ ధర్నా



**రేవల్లి మేజర్ న్యూస్ :** చెన్నారం గ్రామంలో గత వారం రోజులుగా రాత్రి వేళల్లో కరెంట్ లేక ప్రజలు నానా ఇబ్బందులూ పడుతుంటే విద్యుత్ అదికారులకు ఎన్ని సార్లు తెలియజేసిన సమస్య పరిష్కారం చేయక పోగా, అశోక్ అనే విద్యుత్ శాఖ సిబ్బంది సాయంత్రం సమయంలో గ్రామంలో తిరుగుతూ కరెంట్ బిల్లు ఎక్కవ వస్తుందని వినియోగదరుల పాత విద్యుత్ మిటర్ మార్చి కొత్త విద్యుత్ మీటర్ తీసుకోవాలని అంటూ ప్రజల నుండి అక్రమం గా వేల రూపాయలు వసూలు చేసినాడని, ఈ విషయం పై స్థాయి అధికారులు దృష్టికి తీసుకోని పోయినప్పటికీ ఎవరు స్పందించక పోవడం తో సోమవారం ఉదయం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి విద్యుత్ సబ్ స్టేషన్ వద్దా రెండు గంటల పాటు ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా విషయాన్ని తెలుసుకుని వనపర్తి విద్యుత్ శాఖ డిఇ శ్రీనివాసులు, రేవల్లి ఏ ఇ శ్రీశైలం లు ధర్నా వద్దకు వచ్చి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న కరెంటు సమస్యను మూడు రోజులో పరిష్కారం చేస్తామని చెప్పడం జరిగింది.అలాగే గ్రామస్తుల నుండి విద్యుత్ సిబ్బంది అశోక్ వసూలు చేసిన డబ్బులను తిరిగి ఇప్పిస్తామని వారు చెప్పారు, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. అనంతరం గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యల గురించి వినతిపత్రాన్ని బి ఆర్ ఎస్ నాయకులు డి ఇ శ్రీనివాసులు కు అందించేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజు రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు మహ్మద్, సత్తార్, వినోద్ ,మద్దిలేటి,మల్లయ్య, బీమ్ పావు ఈశ్వరయ్య,బిచ్చయ్య, రహీం, చిన్న రాములు గ్రామ ప్రజలు భాస్కర్,బాలయ్య,రవి, బీరయ్య, నాగేంద్రం ,రవిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ అడ్మిషన్‌లోని జీవో నెంబర్ 33 ను ను అమలు చేయాలి.

### -9 నుండి ఇంటర్ పూర్తి చేసిన వారికి స్థానికతను కల్పించి తెలంగాణ ఆత్మగౌరాణి కాపాడాలి.



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మెడికల్ అడ్మిషన్ లో స్థానికత కోసం తీసుకువచ్చిన జీవో నెంబర్ 33ను కచ్చితంగా అమలు చేసి తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు న్యాయం చేయాలని అప్పుడే తెలంగాణ ఆత్మగౌరాణి కాపాడిన వాళ్ళం అవుతామని ఎంబిబిఎస్/బిడిఎస్ సీట్లు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుప్రీంకోర్టును కోరుతూ వివిధ జిల్లాల కలెక్టర్లకు విద్యార్థుల తల్లిదండ్రులు వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. తెలంగాణాలో మెడికల్ అడ్మిషన్లో గతంలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ వరకు ఉన్న 7 సం?లలో ఏవైనా నాలుగు సంవత్సరాలు తెలంగాణలో చదివిన వారిని లోకల్గా పరిగణించేవారు దీని వల్ల ఇతర రాష్ట్రాల విద్యార్థులు తెలంగాణాలో చదవకపోయిన 6,7,8,9 తరగతులు చదివినట్లు తప్పుడు స్టడీ సర్టిఫికెట్లు పెట్టి మన తెలంగాణలో మెడికల్ అడ్మిషన్స్ తీసుకున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. దీనివల్ల తెలంగాణ విద్యార్థులకు జరుగుతున్న అన్నాయాన్ని దృష్టిలో పెట్టుకుని, తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేయాలని విశాల దృక్పతంతో జి ఓ.33 ని తీసుకురావడం జరిగింది.దీనిని గత సం॥ల 2024-2025 అడ్మిషన్స్ సమయంలో కొంతమంది కోర్టుకు వెల్లడం హైకోర్టు, సుప్రీం కోర్టులలో జిఓ 33 గురించి వాదనాలు జరిపించారు. ఇతర రాష్ట్రాలలో దేశాలలో చదివిన వారు కూడా ఉన్నారు. ఇది నిజంగా తెలంగాణా విద్యార్థులకు అన్యాయం.ఈ సం “2025-26 మెడికల్ అడ్మిషన్లలో జి ఓ.33 తప్పకుండ అమలు చేస్తారని తెలంగాణ నుండి నీట్ ఎగ్జామ్ రాసిన తల్లి తండ్రిలుగా మేమే భావించాము.కానీ ప్రస్తుతం ఈ అంశం మళ్లీ హైకోర్టు,సుప్రీం కోర్టులలో విచారణ జరుగుతుంది. దయచేసి ఏ ఉద్దేశంతో అయితే తెలంగాణ విధ్యార్థుల భవిష్యత్ కోసం జి ఓ.33 ని తీసుకువచ్చారో కే ఎన్ ఆర్ యు హెచ్ ఎస్ ప్రభుత్వం తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కోర్టుల అనుమతితో తప్పకుండ జి ఓ.33 అమలు అయ్యేలా చూడాలని, తెలంగాణా విద్యార్థులకు న్యాయం చెయ్యాలని కోరుతున్నాము జీవో నెంబర్ 33 అమలుతోనే తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేకూరుతున్నదని కచ్చితంగా రేపు నిర్వహించే నీట్ అడ్మిషన్లు జీవో నెంబర్ 33 అమలు చేసి తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కాపాడాలని ని ఎం బి బి ఎస్,/బి డి ఎస్ సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుప్రీంకోర్టును కోరుతూ ఆయా జిల్లా కలెక్టర్లకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వినతి పత్రాలను అందజేశారు.

## సిపిఐ నాగర్‌కర్నూల్ జిల్లా 3వ మహాసభ వాల్ పోస్టర్ విడుదల



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని సోమవారం సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ వాల్ పోస్టర్లు విడుదల సిపిఐ నాగర్ కర్నూల్ 3 వ మహాసభలో ఈనెల 1, 2 వ తేదిలలో కల్వకుర్తి పట్టణం లో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ తెల్కపల్లి మండల కార్యదర్శి కామ్రేడ్ వేనేపల్లి రవీందర్ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగింది. దేశంలో రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలపై పాలకులను ఎప్పటికప్పుడు ఎండ కట్టడం జరుగుతుంది అని కొనియాడారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు గ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ చాడా వెంకటరెడ్డి సిపిఐ జాతీయ నాయకులు మాజీ శాసనసభ్యులు గోరేటి వెంకన్న ఎమ్మెల్సీ కామ్రేడ్ ఎం బాల నరసింహ గ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొనడం జరుగుతుంది. ఒకటవ తేదీన జరిగే భారీ బహిరంగ సభకు %=ుజ% బస్టాండు నుంచి కల్వకుర్తి పట్టణ ంలో %న్ణ% చౌరస్తా వరకు ఎర్రజెండాలతో డప్పులతో కళాకారులతో భారీ ప్రదర్శన ఉంటుంది కావున పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు అభిమానులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య శంకర్ గౌడ్ ఏఐవైఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దేశమోని ఆంజనేయులు మండల సిపిఐ నాయకులు కురుమయ్య మల్లేష్ శివ రామకృష్ణ బద్రి తదితరులు పాల్గొనడం జరిగింది.

## పెద్దకొత్తపల్లిలో యూరియా నిల్వలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఏఓ యశ్వంతరావు



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం లోని యూరియా నిలువలను సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ యశ్వంతరావు, మండల వ్యవసాయ అధికారి శిరీష తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలానికి రైతులకు తగినంత యూరియా నిల్వలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని కోరారు. యూరియా లేదని సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలను రైతులు నమ్మవద్దని సూచించారు. వ్యవసాయ అధికారులు రైతులు పండించే పంటను నమోదు చేసుకోవాలని సూచించారు. యూరియాను అధికంగా వాడటం వల్ల భూసారం దెబ్బతిని భవిష్యత్తులో భూమి నిస్సారమై రైతుకు పంట దిగుబడి తగ్గి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించి యూరియాను వాడుకోవాలని తెలిపారు. డీఈఓ వెంబడి సహకార సంఘం ఇన్చార్జి రాములు, మన గ్రోమోర్ మేనేజర్ కృష్ణ, బాలాజీ ట్రేడర్స్ కృష్ణయ్య, రైతులు సలేశ్వరం, రాములు, వెంకట్ స్వామి, పెద్ద ఎల్లయ్య లక్ష్మయ్య పాల్గొన్నారు.

# చిరుత పులి దాడిలో గాయపడిన బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న కొత్లాబా ద్ గ్రామపంచాయతీ సమీపంలో శనివారం రాత్రి చిరుత పులి దాడి చేయడంతో గాయాలైన బాధితులు మైబన్నా ,చెన్నారెడ్డి లను సోమవారం నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి పరామర్శించారు. అదేవిధంగా చిరుతదాడిలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, కొత్లాబాధ్ మాజీ ఎంపీటీసీ సత్య య్యగౌడ్, మహేందర్ నాయక్, రామస్వామి, సాయి, రై హీమన్ తదితరులు పాల్గొన్నారు.

# గో రక్షక్ ప్రముఖ్ సందీప్

**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట గోరక్షక్ ప్రముఖ్ గా పట్టణానికి చెందిన మిష్కిన్ సందీప్‌ను ఎన్నుకున్నారు. విస్కిన్ సందీప్ నారాయణపేట జిల్లా గో రక్షక్ ప్రముఖ ఎన్నుకున్న సందర్భంగా ప్రత్యేకంగా భారతీయ కిసాన్ సంఘ నాయకులు వెంకోబా,పి.అనంత రెడ్డి,రంగారెడ్డి తదితరులు నారాయణపేట శుభాకాంక్షలు తెలిపారు.

## గురుకుల విద్యార్థులను వారి వారి జిల్లాలోనే చదువుకొనుటకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్‌కి వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ మరియు ప్రజాసంఘాల నాయకులు




**ఐజ మేజర్ న్యూస్ :** ఈ విద్యా సంవత్సరం తెలంగాణ రాష్ట్రం అన్ని గురుకుల విద్యాలయాలలో ఈ విద్యా సంవత్సరం ప్రకటించిన ఐదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ వారికి సీట్లను వేరే జిల్లాలకు అనగా సుమార్ ఐదు వందల కిలోమీటర్లు కు పైనే వేయడం వల్ల అక్కడి వాతావరణము పరిస్థితులు అనుకూలించనందు వల్ల చాలామంది విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఆందోళన గురవుతున్నారు. ముఖ్యంగా ఐదవ తరగతి విద్యార్థులు చాలా మంది వారి స్కూల్లకు వెళ్లడం లేదు. ఇట్టి విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాం. కనుక ఇట్టి విషయాన్ని పై అధికారులకు తెలిపి మానవతా దృక్పథంతో ఆలోచించి విద్యార్థులకు వారి వారి జిల్లాలోనే సీట్లు కేటాయించి వారి యొక్క విద్యాభివృద్ధికి తోడ్పడగలరని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసి సత్వరమే మార్చుకొనుటకు అనుమతి ఇవ్వవలసిందిగా కోరుచున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కోళ్ల మహేష్, మంద సత్యం, నాగర్ దొడ్డి వెంకట రాములు, ప్రజా సంఘ నాయకులు నరసింహ,అతుకుర్ రహిమాన్, యునుస్, షరీఫ్, స్వాగతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలి. డా.భరత్ అన్నారు



**ఐజ మేజరు న్యూస్ :** విద్యార్థులు సీజనాలు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్. భరత్ అన్నారు. సోమవారం అలంపూర్ మండలం క్యాతూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బీసీ బాయ్స్ హాస్టల్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరంలో హాస్టల్‌లో ఉన్న 120 మంది బాలుర ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ పరీక్షలలో 22 మంది బాలులకు తగిన విధంగా వైద్య చికిత్సలు అందించామని తెలిపారు. అనంతరం జూనియర్ కాలేజీ బాయ్స్ హాస్టల్‌లో ఉన్న 20 మంది విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో సాధారణంగా కనిపించే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల లక్షణాలు,అవి ఎలా వ్యాపిస్తాయో, రాకుండా ఉండేందుకు తీసుకోవలసిన ముందు జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించబడిందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత,చేతులు శుభ్రంగా కడుక్కోవడం, మాస్కులు, శుభ్రమైన నీటి వినియోగం, సరైన ఆహారం, తగిన విశ్రాంతి వంటి అంశాలపై అవగాహన ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ శేఖర్,మల్టీ పర్పస్ హెల్త్ ఆఫీసర్ బి. సత్యనారాయణ,హెల్త్ అసిస్టెంట్లు,ఆశా వర్కర్లు, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత



**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** గట్టు మండల పరిధిలోని బల్గేర గ్రామానికి చెందిన ముకేరన్న స్కూల్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన మృతదేహాన్ని జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించి మృతి దేహాన్ని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బల్గేర నారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, డిటిడిసి నర్సింహులు,దౌదర్ పల్లి గోపాల్ వర్మ, ఇలియాస్, ఇమ్మనేయిల్ ఉన్నారు.

## హెయిర్ స్టైల్ షాపు ను సందర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం 23వ వార్డ్ హైస్కూల్ రోడ్ నందు వినోద్,నవీన్ శ్రీ బాలాజీ బెస్ట్ లుక్ హెయిర్ సెలూన్ షాప్ ఇటీవల ప్రారంభించారు. ఇట్టి హెయిర్ సెలూన్ షాపు ను మాజీ మంత్రి సింగిరెడ్డి రెడ్డి సందర్శించి శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్,మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిర్మల్, నాగన్న యాదవ్,శేఖర్, ఆవుల రమేష్, డేగ మహేశ్వర్ రెడ్డి, సూర్యవంశం గిరి, జోయబ్ హుస్సేన్, వీర సాగర్, చిట్యాల రాము, ఎర్వ సాయిప్రసాద్, మంద రాము, అనుపటి రాము, మోహన్,వడ్డే శ్రీనివాసులు, కడుకుంట్ల వెంకట్ సాగర్, శ్యామ్ లాల్ యాదవ్, అంజి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ యువకునికి రామ్‌నగర్‌కాలనీకి చెందిన యువకులు ఆర్థిక సాయం



**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని రామ్‌నగర్ కాలనీకి చెందిన మునిగళ్ళ రాంబాబు ప్రమాదవశాత్తు గాయపడగా ఆ కాలనీ వాసులు ఆర్థిక సహాయం కింద పదివేల రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం అతనికి అందజేశారు ఈ కార్యక్రమంలో గంధం వెంకటయ్య మునిగళ్ళ సురేందర్ గంధం నాగరాజు పెద్ద రాము గోరేటి రాజు చిన్న రాము గంధం వెంకటేష్ తదితరులున్నారు.

## గణేష్ ఉత్సవాలకు డీజే సౌండ్ నిషేధం, ఉల్లంగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం, ఎస్ ఐ రజిత




**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వచ్చే నెలలో జరుపుకునే గణేష్ ఉత్సవాలకు డీజే సౌండ్ నిషేధం ఉందన ఉల్లంగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సోమవారం రేవల్లి ఎస్ ఐ రజిత ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రజిత మాట్లాడుతూ జిల్లా ఎస్ పి రావుల గిరిధర్ ఆదేశాల మేరకు గ్రామాలలో ఈ సంవత్సరం నిర్వహించే గణేష్ ఉత్సవాలలో డీజే సౌండ్ నిషేధం విధించారాని, వాటిని నిర్వాహకులందరు పాటించాలని, అవసరమైతే షేర్ బ్యాండ్, సన్నాయి, ఢిల్లెం భల్లెం, చెక్క భజన, కోలాటం, పండరి భజన, నృత్య ప్రదర్శన చేసుకోవచ్చు అని ఎస్ ఐ రజిత చెప్పారు. అందువల్ల గణేష్ ఉత్సవ నిర్వాహకులందరు పై ఆదేశాలు అన్ని పాటించాలని, ఎవరైనా ఉత్తర్వులు అతిక్రమిస్తే వారికి లక్ష రూపాయలు జరిమానా, ఐదేళ్ళ జైలు శిక్ష పడే అవకాశం ఉందని ఎస్ ఐ రజిత చెప్పారు.

# ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలోని పాత గంజి నందు ఫర్టిలైజర్ దుకాణాల్లో తాసిల్దార్ రమేష్ రెడ్డి, వ్యవసాయ అధికారి కురుమయ్య మరియు పట్టణ రెండవ ఎస్ఐ శశి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు శ్రీ లక్ష్మీనరసింహ ట్రేడర్స్, కిసాన్ మిత్రా సెంటర్,రైతు సేవ ట్రేడర్స్ మరియు మన గ్రోమోర్ సెంటర్ నందు తనిఖీలు చేశారు. తనిఖీలలో ఫర్టిలైజర్ స్టాక్ రిపోర్టు కొనుగోలు పత్రాలు మరియు స్టాక్ బ్యాలెన్స్ తనిఖీలు చేశారు. స్టాక్ వివరాలు స్టాక్ బోర్డుపై డిస్ప్లే చేయాలని అలాగే %వీ్రా% రేటుకే విక్రయించాలని రైతులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని డీలర్లకు తెలియపరిచారు ఎరువుల సరఫరా లో అవకతవకలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించిన అదికారులు.

## ఫర్టిలైజర్ షాపులో తనిఖీలు నిర్వహించిన అధికారులు



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న వ్యవసాయ మందులు, ఎరువులు, విత్తనాల దుకాణాల్లో సోమవారం మండల వ్యవసాయ అధికారి వినిత్, ఆర్ ఐ శంకర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించరు.ఆయా దుకాణలలో స్టాక్ నిర్వహణ రికార్డులను, ఎరువుల బస్తాల లాట్ నెంబర్లు, సోర్స్ సర్టిఫికెట్లను పరిశీలించారు. రైతులు ఏ విత్తనాలు తీసుకున్న తప్పనిసరిగా రసీదును తీసుకోవాలని, నకిలీ విత్తనాలు అమ్మినట్లు సమాచారం అందితే వ్యాపారుల లైసెన్సులు రద్దుచేసి షాప్ సీజ్ చేసి అటు వంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ చేసిన అధికారులు





**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తాసిల్దార్ పాండు నాయక్ వ్యవసాయ అధికారి కర్ణ శ్రీ ఎస్ఐ నరేష్ కుమారులు తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్స్ అందరూ ఫర్టిలైజర్స్ లైసెన్స్ ఫర్టిలైజర్ రిజిస్టర్ మెయింటెనెన్స్ చేయాలని ఆదేశించారు ధరల పట్టిక ఏర్పాటు చేయాలని సూచించారు అందుబాటులో ఉన్న యూరియా నిలువలను ప్రదర్శించాలని రైతులకు నాణ్యమైన ఎరువులు అమ్మాలని తెలిపారు మండలంలో రైతులకు సరిపడు యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని వారు ఈ సందర్భంగా సూచించారు రైతులకు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు ఈపాస్ మిషన్ ద్వారా అమ్మకాలు జరపాలని ఉంచారు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సీఈవో రామ్మోహన్ ఉన్నారు.

## మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల తనిఖీ - మండల వ్యవసాయ అధికారి ఎం.మురళీధర్



**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల కేంద్రంలో సోమవారం మండల వ్యవసాయశాఖ అధికారి ఎం.మురళీధర్ మరియు పోలీస్ సిబ్బంది ఎరువుల దుకాణాలలో తనిఖీ నిర్వహించారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్కులను పరిశీలించారు. రైతులకు ఎరువులు ఈ పాస్ మిషన్ ద్వారా అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఆధార్ కార్డు ఆధారంగా ఎరువులను విక్రయించాలని సూచించారు. డీలర్లు ఎరువులు, పురుగుమందులు, విత్తనాల స్టాక్ బోర్డులను రైతులకు కనబడే విధంగా ప్రదర్శించాలని సూచించారు. రైతులకు అందుబాటులో ఎరువులతో పాటు పురుగుమందులు ఉంచాలన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
29 జులై 2025

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని 12వ వార్డులో ఇందిరమ్మ ఇల్ల నిర్మాణానికి సోమవారం కాంగ్రెస్ పార్టీ నేతలు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు స్వర్గీయ ఇందిరా గాంధీ గరీబుకు హటావో అని వివరించారని నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ ఆలోచన విధానంతో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి పార్టీలు చూడకుండా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి అని చెప్పడం జరిగిందని అదేవిధంగా అచ్చంపేట ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మరియు పురపాలక చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, ప్రతి పేద వాడిని గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, పార్టీలకు అతీతంగా పేదవారిని మాత్రమే గుర్తించి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి అని ఆశయంతో ప్రతిరోజు సంబంధిత అధికారులకు ఆదేశిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవాడికి ఉండాలని చెప్పడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ సెమీ, కౌన్సిలర్ సోమ్లా నాయక్, కౌన్సిలర్ కుత్బుద్దీన్, ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మక్బుల్, అధ్యక్షురాలు సుశీల, యూత్ కాంగ్రెస్ ఆరిఫ్ శ్రీను నాయక్, శేఖర్, మాడా అధికారి కృష్ణవేణి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకుడు బిజ్వార్ నగేష్ గౌడ్



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మక్తల్ ముద్దుబిడ్డ గౌరవ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి గారికి మంత్రి పదవి రావాలని గతంలో శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి మొక్కడం ద్వారా మంత్రి పదవి వచ్చినందుకుగాను కర్ణాటకలోని గానగాపురం క్షేత్రంలో వెలసిన శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి గురువారం రోజు మొక్కు తీర్చుకొని సోమవారం హైదరాబాదులో మినిస్టర్ క్వాటర్స్‌లో దత్తాత్రేయుని ఫోటోతో పాటు ప్రసాదము ఇవ్వడం జరిగింది. అందుకు మంత్రి వాకిటి శ్రీహరి ధన్యవాదములు తెలియజేసినారు అని ఒక ప్రకటన లో తెలిపారు.

## ప్రారంభానికి నోచుకోని మరుగుదొడ్లు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలో పులిమామిడి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం ప్రారంభం కాబడిన విద్యార్థుల మరుగుదొడ్లు పూర్తి కాలేక పోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా 8, 9, 10 బాలికలకు మూత్రశాలలు, మరుగుదొడ్ల కు వెళ్లాలంటే ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది మంజూరు అయిన మరుగుదొడ్లు 90% పూర్తి అయిన కొంత పని మిగిలినందుకు ప్రారంబానికి నోచుకోని పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు, తల్లిదండ్రులు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు చొరవ చూపాలని అంటున్నారు.

## ఉన్నత పాఠశాలల్లో ప్రహరీ క్లబ్‌లు ఏర్పాటు చేయాలి

### - డీఈఓకు జేబీఎం వినతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలల్లో ప్రహరీ క్లబ్ లు ఏర్పాటు చేయాలని జవహర్ బాల్ మంచ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ సుదర్శన్ కుమార్ ఆధ్వర్యం లో సోమవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిఇఓ ప్రవీణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ప్రహరీ క్లబ్ లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం గత ఏడాది జూలై నెలలో ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. విద్యార్థులను మాదక ద్రవ్యాల వాడకం నుంచి దూరంగా ఉంచడం, వాటి పట్ల జరిగే నష్టాల గురించి అవగాహన కల్పించడం, పాఠశాల పరిసరాల్లో మత్తు పదార్థాల అమ్మకాలను నియంత్రించడం, అక్రమ రవాణా లేదా వ్యాపారానికి విద్యార్థులను ఉపయోగించడాన్ని గుర్తించిన నివారించడం, పాఠశాల పరిసరాల్లో అనుమానస్పద కార్యకలాపాలను గుర్తించి అధికారులకు సమాచారం ఇవ్వడం వంటి ఉదేశాలతో పనిచేస్తుందని పేర్కొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి పెట్టండి.... పెండింగ్ లేకుండా చూసుకోవాలి ..

### - జిల్లా అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 70 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్ని తనిఖీ చేయాలి. అందరు ప్రత్యేక అధికారులు జిల్లాలో తమకు కేటాయించిన మండల పరిధిలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్ని తనిఖీ చేసి అక్కడ నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు వడ్డించేలా చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆయా పాఠశాలల్లో పరిశుభ్రత ఉండేలా డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నీటి ట్యాంకుల శుభ్రతకు సంబంధించి ట్యాంకుల వద్ద రిజిస్టర్లు మైంటైన్ చేయాలని సూచించారు. ఇక అన్ని మండల తహసిల్దార్లు భూభారతి రెవెన్యూ సదస్సుల అప్లికేషన్లను పరిష్కరించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలకపల్లి లో భగీరథ లీకేజీలు ఆగేనా..?





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో మిషన్ భగీరథ పథకం పైపులైన్ లీకేజీలు ఆగేనా..? అంటూ ప్రజలు వాపోతున్నారు, కొన్ని రోజులుగా బస్టాండ్ దగ్గర ప్రధాన పైప్లైన్ లీకేజీ కావడంతో నీటి వృధా కొనసాగుతుంది. తాగునీరు రోడ్డు వెంట పారుతూ సమీపంలోని మార్కెట్ యార్డు గేటు ఎదుటగా లోపలికి ప్రవేశిస్తుంది, అదేవిధంగా మండల సముదాయం పరిసరాల్లో తాగునీటి పైపు లీకేజీల కారణంగా నెలల తరబడి రోడ్డు వెంట గుంతల మయంగా మారి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అదే ప్రకారంగా స్థానిక పశువుల సంత ఎదుట గల కల్వర్టు పక్కన తాగునీటి పథకం ప్రధాన పైపులైను లీకేజీ ఏర్పడి ఏళ్ల తరబడిగా నీటి వృధా కొనసాగుతుంది, లీకేజీల తీరు శోచనీయ కరంగా మారిందని ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా లీకేజీల మరమ్మత్తు ఎంతకు పట్టకుండా పోతుందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పథకం పైపులైను లీకేజీలను మరమ్మతులు చేపట్టి తాగునీటి శుద్ధ జలాలు వృథా పోకుండా వెంటనే అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రెండు గ్రామ పంచాయతీలు.. రెండు అంగన్వాడి భవనాలు, మంజూరు

### - ఎంపీ డీకే అరుణమ్మకు అభినందనలు - కేంద్ర నిధులతో నర్వ మండలం అభివృద్ధి

### - అధికారులు తప్పకుండా ప్రోటోకాల్ పాటించాలి



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండలంలోని గ్రామ పంచాయతీ మరియు అంగన్వాడీ భవనాలను, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు చేయించిన ఎంపీ డీకే అరుణమ్మ అని బిజెపి నర్వ మండల అధ్యక్షులు అజిత్ సింహారెడ్డి అన్నారు. అడిగిన వెంటనే నర్వ మండలంలోని యాంకి మరియు నాగిరెడ్డి పల్లి గ్రామాలకు మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 2 గ్రామపంచాయతీ భవనాలను, 2 అంగన్వాడీ భవనాలను మంజూరు చేయించి, నర్వ మండలాన్ని అభివృద్ధి ముందుకు తీసుకెళుతున్న మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు,తెలంగాణ ఎస్ ఎఫ్ సి చైర్పర్సన్ డీకే అరుణమ్మ కి అభినందనలు తెలియజేశారు. ఎన్నో సంవత్సరాలుగా నర్వ మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో వున్న విషయాన్ని గుర్తించిన డీకే అరుణమ్మ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆస్పిరేషనల్ మండలం గా ప్రకటింప చేయడంలో కీలకపాత్ర పోషించారు అని తెలిపారు. కేంద్రం నిధులతో నర్వ మండల కేంద్రానికి, పతర్చేడ్ గ్రామానికి 12 లక్షల రూపాయల చొప్పున 2 అంగన్వాడీ భవనాలు, అదేవిదంగా యాంకి గ్రామం మరియు నాగిరెడ్డిపల్లి గ్రామానికి 20 లక్షల చొప్పున 2 గ్రామపంచాయతీ భవనాలను మంజూరు చేయించిన అరుణమ్మగారికి, ఏమాత్రం ముందస్తు సమాచారం ఇవ్వకుండా, కొందరు వ్యక్తులు స్థలాలు పరిశీలన చేయడం, జేసీబీ లు పెట్టి మా నాయకుడే తెచ్చిండని ముళ్లపొదలను తొలగించడం, దీనికి అధికారులు వంత పాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అత్త సొమ్ము అల్లుడు దానం చేసిన విధంగా వుంది కొందరి నిర్వాకం, పార్లమెంట్ సమావేశాలలో అరుణమ్మ నిమగ్నమై ఉంటే, గ్రామాలలో శంకుస్థాపనలని భూమి పూజలు చేస్తామనడం ఎంతవరకు సబబు అని అధికారులని అడుగుతున్నామని అజిత్ సింహారెడ్డి అన్నారు. కేంద్రం నిధులతో ఏ పని ప్రారంభించినా శిలాఫలకం పైన మొదటగా ఎంపీ అరుణమ్మ పేరు వుండేవిదంగా చూసుకోవాల్సిందగా అధికారులని కోరుతున్నాము. పైన పేర్కొన్నటువంటి అంగన్వాడీ మరియు గ్రామ పంచాయతీ భవనాల భూమి పూజకు డీకే అరుణమ్మ చేతులమీదుగా భూమి పూజ చేయిచేవిదంగా నర్వ మండల అధికారులు చూసుకోవాలని, కాదు,కూడదు అనుకోని ఎవరిచేతనైనా శంకుస్థాపన చేయిస్తే, తదుపరి జరిగే పరిణామాలకు అధికారులే పూర్తి బాధ్యత వహించాలని బిజెపి నర్వ మండల అధ్యక్షులు అజిత్ సింహారెడ్డి తెలియజేశారు.

## రైతులు తగిన మోతాదులోనే ఎరువులను వాడాలి: ఏవో షేక్ మున్న





**పెబ్బేర్ మేజర్ న్యూస్ :** పెబ్బేరు మండలంలో కలెక్టర్ ఆదేశాల మేరకు మండల తాసిల్దార్ మురళి గౌడ్, మండల వ్యవసాయ అధికారి షేక్ మున్న,ఏ డి ఏ ప్రభాకర్ రెడ్డి మరియు ఎస్ఐ యుగంధర్ రెడ్డి పలు ఎరువులు మరియు పురుగుమందుల షాపులను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి షేక్ మున్న మాట్లాడుతూ దుకాణదారులు షాప్ కి సంబంధించిన లైసెన్సులని అధికారులకు కనబడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. నిల్వ ఉన్న ఎరువులను ఎప్పటికప్పుడు ధరల పట్టికలో పొందు పరచాలని సూచించారు. ఎరువులను ఎక్కువ ధరలకు విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులకు అమ్మినటువంటి ఎరువులను వారి ఆధార్ సహకారంతో ఈపాస్ మిషన్లో వెంటనే పొందుపరచాలని తెలియజేశారు. రైతులకి నాణ్యమైన ఎరువులను పురుగుమందులను అందుబాటులో ఉంచాలని తెలియజేశారు. ఒక ఆధార్ కార్డు పై రెండు బస్తాల యూరియా కంటే ఎక్కువ ఇవ్వకూడదని దుకాణదారులకు సూచించారు. రైతులు పంటలకు అధిక మోతాదులో యూరియాను వాడకూడదని, యూరియా రైతులకు సరిపడేలా అందజేస్తామని ఈ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని ఈ సందర్భంగా రైతులకు తెలియజేశారు.

## కలెక్టరేట్. మెడికల్ కాలేజీ నిర్మాణం లో భూములు కోల్పోయిన రైతులకు వెంటనే ఎన్ వో సి ఇవ్వాలి... ప్రజా వాణి లో కలెక్టర్ కు విజ్ఞప్తి...



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** నాగవరం శివారులో గల 200 మరియు86 సర్వే నెంబర్లలో భూములు కోల్పోయిన రైతులకు గత ప్రభుత్వ హాయంలో ఎకరాకు ఐదుగుంటల చొప్పున పట్టాలు ఇవ్వడం జరిగినది కానీ నేటి వరకు అట్టే పట్టాలు ఇచ్చినటువంటి రైతులకు ఎన్ఓసి ఇవ్వలేదు కావున ఈరోజు వనపర్తి జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ ఆదర్శ్ సురభికు వినతి పత్రం ఇచ్చి తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం హయాంలో నిరుపేదలైన ఇట్టి రైతులకు న్యాయం చేసిఎన్ఓసి కోరిన బోనమ్మ తండా బికే తండా మర్రికుంట నాగవరం గ్రామాల రైతులు గతంలో జరిగిన విషయాలన్నిటినీ గౌరవ కలెక్టర్ గారికి వివరించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో చీర్ల రాములు ఆమ్గోత్ జములమ్మ మాజీ ఉపసర్పంచ్ చీర్ల జనార్ధన్ గంధం నాగరాజు చీర్ల నాగస్వామి చీర్ల ఆంజనేయులు రాంజీ నాయక్ కృష్ణా నాయక్ హనుమంతు నాయక్ రాము నాయక్ జిజాబాయి చీర్ల నాగరాజు రాములు మరియు ఇరు గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలి జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 69 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి - అదనపు కలెక్టర్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటవెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిటిఓను తక్షణమే తొలగించాలి - అదనపు కలెక్టర్ కు విద్యార్థి సంఘాల వినతి.




**గద్వాల టౌన్ మేజర్‌న్యూస్:** ప్రైవేటు స్కూల్‌లయజమాన్యానికి సహకరిస్తున్న గద్వాల డిటిఓను తక్షణమే తొలగించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని విద్యార్థి,ప్రజా సంఘాల నాయకులు అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఫిట్నెస్ లేని ప్రయివేట్ స్కూల్ బస్సులు రోడ్లపై తిరుగుతున్న వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన ఫిట్నెస్ లేని బస్సులకు ఇన్సూరెన్స్‌కు సంబంధించిన ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్లపై ఇష్టరాజ్యాంగా తిరుగుతున్న బస్సులను చూసి చూడనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని డిటిఓను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఇదే సందర్భంలో సోమవారం రోజున అయిజ మండల కేంద్రంలోని ప్రైవేటు లయోలా హై స్కూల్ కు సంబంధించిన బస్సు బలిగేర గ్రామంలో ఓ వ్యక్తిని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందిన ఘటన దురదృష్టకరమని అట్టి బస్సుకు ఎలాంటి ఇన్సూరెన్స్ లేకుండా యధేచ్చగా రోడ్లపైకి ప్రైవేట్ బస్సులు నడుపుతున్నారని ఇదంతా జిల్లాలోని ప్రైవేట్ స్కూల్ యజమాన్యం నిర్లక్ష్యమే కారణమన్నారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా జిల్లా రవాణా శాఖ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దుర్మార్గమన్నారు. డిటిఓ అండదండలతో ప్రైవేటు స్కూల్ యజమాన్యం బస్సులను యధేచ్చగా నడుపుతున్నారని మరియు జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారులకు ముడుపులు అందుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, యూ.ఎస్.ఎఫ్.ఐ.రాష్ట్ర సహాయ కార్యదర్శి వామన్ పల్లి రంగస్వామి. పీ.డీ.ఎస్.యూ అధ్యక్షుడు హలీమ్ పాషా, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను అవమానిస్తే భవిష్యత్తు ఉండదు - ఎన్ .ప్రభాకర్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.జిల్లా బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ,బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ ను రాష్ట్ర అధ్యక్షులు ముందు గో బ్యాక్ అనడం వెనుకల బీసీలు ఎక్కడ కూడా ఎదగకుండా ఆపడానికి ఇది ఒక కుట్ర అన్నారు. కావున బీసీలు ఓట్లు వేయని నాయకులు ఈ దేశంలో ఈ రాష్ట్రంలో ఎక్కడైనా ఉన్నారా మహబూబ్నగర్ జిల్లాలో బిజెపిని అన్ని రకాలుగా కొన్ని సంవత్సరాల నుంచి ముందుకు తీసుకుపోతున్న వ్యక్తి శాంతి కుమార్,అతని అందరూ కూడా పాలమూరు మోడీగా పిలిచే వ్యక్తిని ఈ విధమైన దుశ్చర్య కు పాల్గొనడం మంచిది కాదు అన్నారు.ఆర్ఎస్ఎస్ భావాలకు కట్టుబడిన వ్యక్తి ప్రధానమంత్రి మోడీ అంటే ప్రాణం ఇచ్చే వ్యక్తి శాంతి కుమార్ అలాంటి వ్యక్తిని గో బ్యాక్ అనడం ఎవరు ముందు వచ్చారు ,ఎందుకు వచ్చారు అందరికీ బాగా తెలుసు అన్నారు.బీసీల పైన కపటమైన ప్రేమ చూపడం ప్రజలందరూ చూస్తూ ఉన్నారు .ఆయన బిజెపికి ఓటు వేయకుంటే ఏ పార్టీకి ఓటేసినట్లు ఒకసారి ఆలోచించాలి ఇంకొకసారి బీసీ నాయకుల పైనే ఎవరైనా తప్పుగా మాట్లాడితే బీసీ సంఘాలు ,బీసీ కుల సంఘాలు ఎవ్వరు కూడా ఊరుకునేది లేదు అన్నారు.పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ పై మాట్లాడండి,ఇక్కడ కాదు అని బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ ,శ్రీనివాస్ సాగర్ ,రామ్ చందర్ జి ,నారాయణ ,శ్రీనివాసులు ,వెంకటేష్ ,కురుమోని శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు ప్రారంభం



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వం ప్రారంభించడం జరిగింది. సోమవారం కొంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో సభ్యత్వం మరియు జనరల్ పండ్ ఉపాధ్యాయులు అందరు చేశారు.ఉపాధ్యాయుల సమస్యల పైన నిరంతరం పోరాటం చేసి టీచర్స్ కు వచ్చే ప్రయోజనాలు అందించడంలో టీఎస్ యుటిఎఫ్ ముందు వరుసలో ఉంటుందని జిల్లా అధ్యక్షులు కె.రవికుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంట శ్రీనివాస్,మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు షెగ్గరి వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,ఉపాధ్యక్షులు అంకిల్ల గోవిందు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాలమూరు ఎన్నారై ఫోరం ఆధ్వర్యంలో చెస్ బోర్డుల పంపిణీ




**గండీడ్ మేజర్ న్యూస్:** పాలమూరు ఎన్నారై ఫోరం చెస్ నెట్వర్క్ టీం ఆధ్వర్యంలో ఎన్నారై ఫోరం స్పాన్సర్లు అనసూయ, సురేందర్,రాజేందర్ సహకారంతో చదరంగం బోర్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై వారసులు హరిందర్ రావు మాట్లాడుతూ చదరంగం ఒక వ్యూహాత్మక ఆట దీనిని ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులలో విశ్లేషణాత్మక నైపుణ్యాలు పెరుగుతాయని, ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొందిన క్రీడను ప్రోత్సహించడానికి మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 135 చదరంగం బోర్డులను పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థుల ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని చదరంగం క్రీడను సాధన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, ఎన్నారై ఫోరం కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి,ఉపాధ్యాయులు జనార్ధన్,ఫిజికల్ డైరెక్టర్ రాము, ప్రణీతి రెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.

## మీ సేవ కేంద్రాల ద్వారా మరిన్ని సేవలు ఈ - జిల్లా మేనేజర్ శివ



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగకుండా మీసేవ కేంద్రాల ద్వారా ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఇందులో భాగంగా తాజాగా వివాహ రిజిస్ట్రేషన్లు, మార్కెట్ విలువ సర్టిఫికెట్లు జారీకి స్లాట్ బుకింగ్ సదుపాయం అందుబాటులోకి వచ్చిందని ఈ - జిల్లా మేనేజర్ శివ ఒక ప్రకటనలో తెలిపారు. వివాహ రిజిస్ట్రేషన్, మార్కెట్ వాల్యుయేషన్ పత్రాలను ఈరోజు నుండి మీసేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకుని పొందవచ్చని,ఇందుకోసం యువతి, యువకులు తమ ఆధార్, వయస్సు ధృవీకరణ, ఇరువైపుల వివాహ పత్రికలు, తల్లిదండ్రుల వివరాలు, రెండు పెళ్లి ఫోటోలు, ముగ్గురు సాక్షుల ఆధార్ కార్డులు మీసేవ కేంద్రంలో అందజేయాల్సి ఉంటుందన్నారు. గృహ నిర్మాణాలు బ్యాంకు రుణాల కోసం వ్యవసాయేతర భూములకు మార్కెట్ విలువను నిర్ధారించే వాల్యుయేషన్ ధ్రువపత్రాలను గతంలో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మాన్యువల్‌గా తీసుకోవాల్సి ఉండేదని, ప్రస్తుతం వీటిని కూడా మీసేవ కేంద్రాలలో స్లాట్ బుక్‌చేసుకొని పొందవచ్చని తెలిపారు. ఇందుకోసం ఆధార్‌కార్డు, ఇల్లు, స్థలం డాక్యుమెంట్లు, పన్ను రసీదు అందజేయాల్సి ఉంటుందని అన్నారు. ఇట్టి సేవలను ప్రజలకు అందించే విధంగా సోమవారం గూగుల్ మీట్ ద్వారా మీసేవ ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకం - వీసీ ఆచార్య జి ఎన్ శ్రీనివాస్




**మహబూబ్‌నగర్ పియు మేజర్ న్యూస్:** సోమవారం పాలమూరు యూనివర్సిటీలో కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో గ్లోబల్ సెంటర్ ఫర్ ది డెవలప్మెంట్ (యూఎస్ఏ) సహకారంతో ఏడురోజుల ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంకు వీసీముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకం అని, ఉపాధ్యాయుడు నిత్యవిద్యార్థిగా ఉండాలని, సమాజంలో జరిగే మార్పులను గమనించి, విద్యార్థులను తీర్చి దిద్దాలని అన్నారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు నైతిక విలువలు నేర్పాలని, విద్యార్థులు సమాజంలో ఎలా నడుచుకోవాలో, భావోద్వేగాలను ఎలా నియంత్రించుకోవాలో తెలపాలని, విద్యార్థి సంపూర్ణ, సమగ్ర అభివృద్ధి చెందేవిధంగా ప్రతి ఉపాధ్యాయుడు పాటు పడాలని అన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు రిసోర్స్ పర్సన్ షాలిని ,కన్వీనర్ డా కరుణాకర్ రెడ్డి ,కో కన్వీనర్ డా బషీర్ అహ్మద్,ఆర్గనైజింగ్ కోఆర్డినేటర్స్ డా జయనాయక్ ,డా విజయలక్ష్మి, డా ఆంజనేయులు, డా జంగం విశ్వనాథ్ పార్టిసిపేంట్స్ పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు



**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ ఫస్ట్ శిక్షణ సెంటర్ నందు ఇన్ఫోసిస్ సహకారం తో 190 నిరుద్యోగ యువతకు మొదటి బ్యాచ్ గా సాఫ్ట్ స్కిల్స్ మరియు స్పోకెన్ఇంగ్లీష్‌లలో ఉచితంగా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తెలిపారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో ఇప్పటికే మహబూబ్ నగర్ ఫస్ట్ శిక్షణా కేంద్రంలో ఉచితంగా బ్యూటీషన్ , మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, మరియు కంప్యూటర్ కోర్సుల్లో ఉచితంగా మహిళా అభ్యర్థులకు శిక్షణ అందిస్తున్నారని రానున్న పోటీ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ఆంగ్ల భాషపైన అభ్యర్థులు పట్టు సాధించేందుకు నూతనంగా ఈరోజు నుంచి సాఫ్ట్ స్కిల్స్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఫస్ట్ ఇంచార్జీ నిజలింగప్ప, సెట్విన్ విజయ్ కుమార్, మరియు ఇన్ఫోసిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని బస్సులపై చర్యలు తీసుకోవాలి

### - జిల్లా రవాణా శాఖ అధికారికి విద్యార్థి సంఘాల ఫిర్యాదు



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** సరైన అనుమతులు లేకుండా రోడ్లపై తిరుగుతున్న ప్రయివేట్ బస్సులపై చర్యలు తీసుకొని అట్టి బస్సులను సీజ్ చేయాలని జిల్లా రవాణాశాఖ అధికారికి విద్యార్థి సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన బస్సులు నడపటానికి అర్హత లేని డ్రైవర్లతో బస్సులను నడుపుతున్నారని దీంతో ఐజ పట్టణానికి చెందిన లయోలా ప్రయివేట్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. సరైన అనుమతులు మరియు ఇన్సూరెన్స్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న ప్రైవేట్ పాఠశాల బస్సులను సీజ్ చేయాలని వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి కురువ పల్లయ్య,పి.డి.ఎస్.యూ హలీం పాషా, యూఎస్ఎఫ్ఐ వామన్ పల్లి రంగస్వామి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నర్వ మండలానికి మంత్రి రాక

## 18 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**నర్వ మేజర్‌న్యూస్:** మండలంలోని వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన మరియు భూమి పూజ కార్యక్రమానికి విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్యకార, పాడి పరిశ్రమ, క్రీడా మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి నేడు నర్వ మండలానికి రావడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ తెలిపారు. నేడు ఉదయం 9:00 గంటలకు పాతర్చేడ్ గ్రామం, జక్కన్న పల్లి 10 గంటలకు, యాంకి 11:00 గంటలకు, నాగిరెడ్డిపల్లి 12:00 గంటలకు, నర్వ మండల కేంద్రంలో మధ్యాహ్నం 2:00 గంటలకు కార్యక్రమాలి ఉంటాయని, అదేవిధంగా బీటీ రోడ్లు నర్వ మండల కేంద్రం నుండి జక్కన్న పల్లి గ్రామం వరకు 3:కిలోమీటర్ల బీటీ రోడ్డు 2 కోట్ల 90 లక్షలతో శంకుస్థాపన చేయడం, నర్వ మండల కేంద్రం నుండి మధ్యాహ్నం లంకాల, రాంపూర్ గేట్ వరకు 7%ఖఎ%,4 కోట్ల 55 లక్షల రూపాయలు, అంగన్వాడి బిల్డింగ్స్ శంకుస్థాపన నర్వ మండలంలోని పాతర్చేడ్, నర్వ అంగన్వాడీ బిల్డింగ్స్ శంకుస్థాపన కొరకై 24 లక్షల రూపాయలు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల నుండి ఒక కోటి రూపాయలు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు సిసి రోడ్లు శంకుస్థాపన. గ్రామ సచివాలయాలు, యాంకి మరియు నాగిరెడ్డిపల్లి గ్రామ సచివాలయాలకు 40 లక్షల రూపాయల భూమి పూజ, మధ్యాహ్నం 2:00 గంటలకు నర్వ మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ పక్కన పబ్లిక్ మీటింగ్‌లో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ మరియు తెల్లరేషన్‌కార్డ్స్ ప్రొసీడింగ్స్ అందజేత, నర్వ మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల 8 కోట్ల రూపాయల ప్రొసీడింగ్స్ అందజేత. నర్వ మండల కేంద్రంలోని అన్ని గ్రామాల రేషన్ కార్డ్స్ 1037 మంది కుటుంబాలకు అందజేత. వివిధ అభివృద్ధి పనుల కొరకై మన మండల కేంద్రానికి వస్తున్న సందర్భంగా నర్వ మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, బీసీసెల్, ఎస్సీ సెల్, ఎస్టీసెల్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు మీసం చెన్నయ్య సాగర్ కోరారు.

# బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

### - ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు



**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల బీఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ,బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు. బీఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని స్థానిక ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. మండలానికి కూతవేటు దూరంలో సభ నిర్వహించిన సీఎం మా నియోజక వర్గానికి వరాల జల్లు కురిపించి పోతాడు అనుకున్నాం కానీ మాజీ సీఎం కేసీఆర్ జపం చేసి పోయాడు. గతం గురించి మాట్లాడే అర్హత మంత్రి గారికి లేదు 9 ఏళ్ల 6 నెలలు బీఆర్ ఎస్ పార్టీ లో ఉండి అన్ని పదవులు అనుభవించి ఇప్పుడు మాట్లాడుతున్నారు అంటే వారి విజ్ఞత కే వదిలేస్తాం అన్నారు. మీరు చిన్నంబావి మండలం అభివృద్ధి జరగాలంటే నేను ఎమ్మెల్యే గా ఉన్నపుడు దేవరకొండ,కొల్లాపూర్,చిన్నంబావి మీదుగా నూతన హైవే కు ప్రతిపాదనలు పంపాను మీకు చిత్త శుద్ధి ఉంటే హైవే ను తీసుకు రావాలి అని డిమాండ్ చేశారు. చిన్నమారు గ్రామం లో మాజీ ఉప సర్పంచ్ పైన కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేస్తే స్థానిక ఎస్సై దగ్గరకి వెళ్లినా...అధికార పార్టీ నాయకుల అండ చూసుకుని దాడి జరిగిన వారికి న్యాయం చెయ్యలేదని ఆరోపించారు. శ్రీధర్ రెడ్డి హత్య జరిగి ఇన్ని రోజులు గడిచిన దోషులను పట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది నిండా నీరు ఉన్న సాగునీరు అందించాలననే సోయి లేని ప్రభుత్వానికి లేదన్నారు. ఈ సమావేశం లో వారితో పాటు మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమనమ్మ చిన్నారెడ్డి, వైస్ ఎంపీపీ పుష్పలత, మాజీ ఉమ్మడి మండల ఇంచార్జ్ గోవిందు శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు తగరం లక్ష్మీ కుర్మయ్య, మాజీ సర్పంచ్ లు చక్రవర్తి, మాజీ మండల అధ్యక్షులు ఈదన్న యాదవ్, టైలర్ కృష్ణయ్య, సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేకర్ యాదవ్, ఉప సర్పంచులు మధుసూదన్ రెడ్డి, ఆనంద్ యాదవ్, వెంకటస్వామి, గోపాల్, చంద్రుడు, చిన్న గట్టన్న ముఖ్య నాయకులు రాజ్ రెడ్డి,శంశీధర్, శివ,తిరుపాలు, రాజేశ్వర్ రెడ్డి, ఈశ్వరయ్య, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి .అధ్యక్షతన దేవరకద్ర మండల సమన్వయ కమిటీ సమావేశము హెచ్ హాజీలాపూర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి గారు మాట్లాడుతూ హెచ్. హాజలాపూర్ గ్రామంలో సమన్వయంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఘన విజయంతో గెలిపించుటకు ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో దేవరకద్ర మండల సమన్వయ కమిటీ సభ్యులు హనుమంత్ రెడ్డి . కోన రాజశేఖర్ .శ్రీకాంత్ రెడ్డి సురేందర్ రెడ్డి . చంద్రమౌళి కుమ్మరి రాంబాబు . ఉసెనప్ప .సత్యనారాయణ . జాఫర్ . పూర్ణిత. జైపాల్ రెడ్డి. హెచ్ హాజీలాపూర్ గ్రామ అధ్యక్షులు కన్నయ్య, ఉపాధ్యక్షులు జగన్నాథరెడ్డి, ప్రతాపరెడ్డి, జగన్మోహన్, బొజ్జన్న గౌడ్, నారాయణ గౌడ్, బలిజ రాజేందర్ , వేణు గౌడ్, వేణుగోపాల్, నర్సింలు , సాయిరాం, కురువ ఆంజనేయులు, కురువ హనుమన్న, బోయ కృష్ణ, బోయ సత్యన్నా, కురువ దీన్ మల్లప్ప, కురువ తిరుపతి, ఫక్కిరన్న గౌడ్ , దిలీప్, కురువ అంజి, కర్ణాకర్ గౌడ్, కరుణాకర్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బీసీల జోలికొస్తే తగిన గుణపాఠం చెప్తాం

### - బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బీసీలను విస్మరిస్తే భవిష్యత్తులో తగిన గుణపాఠం చెప్పేందుకు బీసీ సమాజం మొత్తం ముందుంటుందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ హెచ్చరించాడు. ఆర్ అండ్ బి అతిథి గృహం దగ్గర వివిధ కుల సంఘ పెద్దలతో కలిసి సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుని పర్యటనలో భాగంగా అతని ముందు రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ ను అవమానకరంగా గోబ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ అసభ్యకరమైన పదజాలాన్ని వెనుక ఉండి చేయించినటువంటి ఎంపీ డీకే అరుణ భవిష్యత్తులో బీసీల నుంచి తగిన గుణపాఠం తప్పదు అన్నాడు. బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ కు మూడుసార్లు మహబూబ్ నగర్ ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం వచ్చిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం ఇచ్చి తప్పుకున్న సంగతిని మరిచిన మీరు అతనిని అవమానిస్తూ అసభ్యకరంగా ప్రవర్తించిన తీరును చూస్తే మా బీసీ ఓట్లతో మీకు తగిన విధంగా బుద్ధి చెప్తామన్నాడు. జిల్లావ్యాప్తంగా వివిధ పార్టీలలోని బీసీ నాయకులు అందరూ ఒకే నినాదంతో రాజకీయ చైతన్యంతో, రాజ్యాధికారమే ధ్యేయంగా ముందుకెళుతున్న ఇటువంటి తరుణంలో ఇలాంటి సంఘటనలు తీవ్రంగా పరిగణిస్తామని భవిష్యత్తులో మళ్లీ ఇటువంటి సంఘటనలు బీసీలపైన అవమానకరంగా ప్రవర్తించిన, జరిగిన బీసీ ల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని శ్రీనివాస సాగర్ అన్నాడు. పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ,బీసీ ఓట్లతో గెలిచి బీసీలను విస్మరించి అధికారం అనుభవిస్తూ వివిధ పార్టీలలో సీనియర్లుగా ఉన్నటువంటి శాంతికుమార్, తీన్మార్ మల్లన్న లాంటి బీసీలపైనే దాడులు చేయడాన్నీ తీవ్రంగా ఖండించాడు. కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న మాట్లాడుతూ ,బీసీలలో సీనియర్ నాయకుడైన శాంతి కుమార్ లాంటి వ్యక్తికి ఇటువంటి అవమానకరం జరగడం చూస్తే భవిష్యత్తులో యువకులు కానీ కొత్తగా యువత రాజకీయంగా ముందుకు వచ్చి ఎలా ఎదుగుతారని ఆయన ప్రశ్నించాడు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గేష్ ,బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ సాగర్, దేవరకద్ర నియోజకవర్గం కన్వీనర్ బి .శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సమయం పాలన పాటించని తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది

- రెవెన్యూ అధికారుల కోసం వడిగాపులు కాస్తున్న ప్రజలు
- డబ్బులు ఇస్తే తప్ప చేయనీ పనులు
- తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన
- బీసీ పొలిటికల్ జేఏసీ మదనపూర్ మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల అధికారులు సమయం పాటించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్న వివిధ గ్రామాల ప్రజలు ప్రభుత్వ జీతాలు వేలల్లో తీసుకుంటూ సమయానికి విధుల్లోకి రాకపోవడం.. ఇష్టరీతిగా వ్యవహరించడంతో తీవ్ర ఇబ్బందుల్లో సామాన్య ప్రజలు లీడర్లు వస్తనేమో నిమిషాల్లో పని చేయడం... సామాన్య ప్రజలు వస్తే పనిచేయకపోవడండబ్బులు ఇస్తేనే పనిచేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు ఇప్పటికైనా మదనాపూర్ ఎమ్మార్వో గారు కిందిస్థాయి అధికారులపై దృష్టి సారి%శీ%చాలి లేని పక్షాన ప్రజల తరుపున రైతుల తరఫున బిసి పొలిటికల్ జేఏసీ ఉద్యమిస్తున్తుంది. ప్రజలకు ఇబ్బందిపెట్టని అధికారులకు తోడుంటాం అవినీతి చేసిన అధికారులను చర్యలు తీసుకునే వరకు పోరాడతాం అని మహేందర్ నాయుడు అన్నారు.

## సిపిఎస్ అంతం టీఎస్‌యుటిఎఫ్ పంతం



**ఊట్కూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నారాయణపేట వారి ఆధ్వర్యంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కావాలంటే %ంబ్‌ట% తోనే సాధ్యం అని జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి తెలిపారు. తిప్రస్పల్లి, ఊట్కూర్ బాలుర బాలికల సిపిఎస్ జిపిఎస్ ప్రాథమిక పాఠశాలలో ముమ్మరంగా పాల్గొనడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి భీమయ్య, ఊట్కూర్ మండల అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి మోహన్, ఉపాధ్యాయులు నారాయణ,శు బాంజి,రాములు, జాంగిర్ పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం కారు ఢీ ఒకరు మృతి





**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామం సమీపంలో సోమవారం రోజు ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహన దారుడు ధన్వాడ గ్రామానికి చెందిన కావలి భాస్కర్ (38)మృతి చెందాడు. సొంత పనుల మీదగా మహబూబ్ నగర్ కు వెళుతున్న సమయంలో హైదరాబాద్ నుండి రాయచూర్ వైపు వస్తున్న కారు బలంగా ఢీకొట్టంతో పంట పొలాల్లో ఎగిరిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య కావాలి పద్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్సై రాములు తెలిపారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో సత్తా చాటిన విద్యార్థులు




**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని మొగల్ మడ్క పాఠశాల విద్యార్థులు నారాయణపేట జిల్లాలో నిర్వహించిన సౌత్ జోన్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో సత్తా కనబరిచిన విద్యార్థులు వైశాలి - 600 మీ,, కోమలి -ట్రయాత్లోన్ బి,, స్వాతి - ట్రయాత్లోన్ ఏ,, శివాని - ట్రయాత్లోన్ సి,, వెంకటేష్ - ట్రయాత్లోన్ బి ,, రోషన్ - షాట్ పుట్,, నవీన్ - జావెలిన్ త్రో,, విభాగాలలో మొదటి స్థానం సాధించడం జరిగింది . ఈ సందర్భంగా ఎంఈవో కృష్ణా రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణిస్తే ఉద్యోగ అవకాశాలలో మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు 3%ు%4 తేదీలలో హన్మకొండలో జరగబోయే సౌత్ జోన్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## చారకొండ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ను సోమవారం కల్వకుర్తి డిఎస్పి ఎస్ వెంకట్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, గ్రామాల్లో శాంతి భద్రత ,సిసి కెమెరాలు తదితర అంశాలపై డి.ఎస్.పి వెంకట్ రెడ్డి ఎస్సై శంషుద్దీన్ ని అడిగి తెలుసుకున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి:

**- ప్రజావాణికి 144 దరఖాస్తులు, - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 144 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో పాటు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డిలకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి. మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని,మండలం లోని పి. హెచ్ సి.,హెల్త్ సబ్ సెంటర్లు సందర్శించి ఏమైనా సమస్యలు గాని,లోపాలు ఉంటే గుర్తించాలని, తీసుకున్న చర్యల నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.సోమవారం ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై సూచనలు చేశారు. మహమ్మదాబాద్ పి. హెచ్.సి.లో షార్ట్ సర్క్యూట్ పై సందర్శించి సమస్య పరిష్కరించాలని పంచాయతీ రాజ్ ఈ ఈ,డి.ఎం.హెచ్. ఓ లను ఆదేశించారు.మండలం లో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేసినట్లు,వర్షాలు,వరదలు వలన విపత్తు సంభవించకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.మండలం లో యూరియా, ఎరువులు స్టాక్ ,రైతులకు సరఫరా సమీక్షించాలని సూచించారు.యూరియా పంటల సాగుకు కాకుండా ఇతర అవసరాలకు మళ్ళించ కుండా చూడాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండలం లో పర్యటించినప్పుడు తనిఖీల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా గుర్తించాలని కోరారు. అన్ని పి. హెచ్.సి.లలో లేబర్ రూం లు పనిచేసేలా వినియోగంలోకి తీసుకు రావాలని కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు.జ్వరాలు ప్రబలిన గ్రామాలను వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సందర్శించాలని,తగు వైద్య సేవలు అందించి వర్షాకాలం లో వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కలిగించాలని అన్నారు. నియోజక వర్గ ప్రత్యేక అధికారులు,మున్సిపల్ కమిషనర్ లు నగర పాలక సంస్థ ,మున్సిపాలిటీలలో పారిశుధ్యం కు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని అన్నారు.మహబూబ్ నగర్ లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం సమీపం లోని ఎస్.సి.డి.డి.బాలికల వసతి గృహం,బి.సి.బాలికల వసతి గృహం లో వాటర్ సమస్య,లీకేజి ఇతర సమస్యలు రెండు రోజుల్లో పరిష్కరించాలని బి.సి.అభివృద్ధి అధికారిణి,ఎస్.సి.అభివృద్ధి అధికారిణి లను కలెక్టర్ ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాల వలన వరద నీరు పొంగి ప్రవహించే కాజ్ వే లను గుర్తించి వేరే దారి ద్వారా ట్రాఫిక్ మళ్ళించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు అంగన్ వాడి కేంద్రాలు,పాఠశాలలు,ఆసుపత్రులు శిధిల భవనాలలో నిర్వహించ వద్దని సూచించారు. ప్రతి గ్రామంలో పునరావాస కేంద్రాలు గుర్తించాలని,జి.పి.ప్రత్యేక అధికారులు వారంలో రెండు సార్లు గ్రామాన్ని సందర్శించాలని సూచించారు. గతంలో వర్షాల రోడ్డు దెబ్బ తింటే వెంటనే తగు రిపేర్ చేపట్టాలని అన్నారు.పి.ఎం. ఏ.వై కింద గ్రామీన్ సర్వే ఆఫ్ లో పంచాయతీ కార్యదర్శుల ద్వారా అప్లోడ్ చేసేలా ఎం.పి.డి. ఓ లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. డి.అర్.డి. ఓ నర్సింహులు మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 39 లక్షల మొక్కలు నాటుట లక్ష్యం కాగా,ఇందులో 29 లక్షల మొక్కలు నాటుటకు 27 లక్షల గుంతలు పూర్తి చేసి 21 లక్షల మొక్కలు నాటినట్లు,గుంతలు ఈ నెలాఖరులోగా పూర్తి చేసి ఆగస్టు మొదటి వారం లోగా 8 లక్షల మొక్కలు నాటాలని సూచించారు. 10 లక్షల మొక్కలలో ఇంటింటికీ పంపిణీ నిమిత్తం 8 లక్షల పంపిణీ చేసినట్లు,మిగతా మొక్కలు కూడా పంపిణీ చేయాలని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ సిటిజన్ ఫీడ్ బ్యాక్ కింద మొబైల్ ఆప్ లో ఫీడ్ బ్యాక్ ఆగస్టు 31 లోగా పూర్తి చేయాలని అన్నారు. సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి,అర్.డి. ఓ నవీన్,జడ్.పి.సి. ఈ. ఓ వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

**- మధ్యాహ్నం భోజన పథకం మెనూ ప్రకారం ఆహారం నాణ్యతగా ఉండేటట్లు చూడాలి**

**- మండల విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు**



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మండల విద్యాధికారి రవీంద్రబాబు అధ్యక్షతన మండలంలోని ప్రధాన ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా బడిలోని పిల్లల సంఖ్యను పెంచుకోవాలని, అలాగే ఎఫ్ఆర్ఎస్ 100% కంప్లీట్ చేయాలని, అపార్ను కూడా పూర్తి చేయాలని మరియు మధ్యాహ్న భోజనానికి కూడా మెనూ ప్రకారం మరియు ఆహారం నాణ్యతగా ఉండేటట్టు చూసుకోవాలని వర్షాకాలం వస్తున్నందున ఆహార పదార్థాలు శుభ్రంగా వండి పిల్లలకు పెట్టాలని వారానికి మూడు గుడ్లు పిల్లలకు పెట్టాలని, తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా వేరే జిల్లాలో చదువుతున్న విద్యార్థులు ఈ జిల్లాలో అడ్మిషన్ కొరకు లేదా మన మండలంలో ప్రభుత్వ పాఠశాల అడ్మిషన్ల కొరకు వచ్చేటప్పుడు వారికి అపార్సంఖ్య మరియు పెన్ను సంఖ్య విద్యార్థుల ఐడి టిసి పై బోనఫైడ్ పై రాయించుకొని రావాలని అలాగే అక్కడ నుంచి వచ్చేటప్పుడు అన్ని పూర్తి చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ కావాలని ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయాలని ఈ సందర్భంగా మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. అలాగే ఇంకా ఆన్లైన్లో ఎంట్రీ కాని విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతులతో వారిని కూడా యూడైస్ ప్లస్ లో ఎంటర్ చేసి పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. అలాగే యూనిఫార్ము మరియు పుస్తకాలు వర్క్ బుక్కులు అన్నీ ఇచ్చామని, కాబట్టి పిల్లలకు నాణ్యమైన విద్య అందించి మండలాన్ని ఎఫ్అర్ఎస్ లో జిల్లాలో మొదటి స్థానంలో ఉంచాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధరూర్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రతాపరెడ్డి మరియు ఉప్పేరు ప్రధాన ఉపాధ్యాయులు గౌరీ శంకర్ సీఆర్పీలు మిగతా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి కేసు నమోదు - ఎస్సై బి నరేష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం వంగూరు మండలం ఉల్పర గ్రామానికి చెందిన గున్నమౌని శ్రీను(45) తన ద్విచక్ర వాహనం నంబర్ టీఎస్ 31ఏ3597 పై సోమవారం ఉల్పర గ్రామం నుండి అదే గ్రామానికి చెందిన వెల్జాల మల్లయ్య తో కలిసి తెలకపల్లి మండలం కారువంగా గ్రామానికి వెళ్లారని వెల్జల మల్లయ్య ను కారువంగా గ్రామంలో ఉంచి తిరుగు ప్రయాణంలో గున్న మౌని శ్రీను కారువంగా గ్రామం నుండి తన ద్విచక్ర వాహనంపై ఉల్పర గ్రామానికి వస్తుండగా కారువంగా గ్రామ సమీపంలోని మాధవరెడ్డి వ్యవసాయ పొలం దగ్గర ఉన్న ఎడ్లబంటికి ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య గున్నమోని భారతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

## విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వేడివేడిగా వడ్డించాలి పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలి ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ప్రతాపరెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పార్చర్ల ప్రాథమిక పాఠశాలను జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ప్రతాపరెడ్డి సందర్శించడం జరిగింది. సందర్శనలో భాగంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది. మధ్యాహ్న భోజనం ప్రతిరోజు వేడివేడిగా వడ్డించాలని అలాగే ఎటువంటి అపరిశుభ్రంగా లేకుండా పరిశుభ్రంగా ఆహార పదార్థాలను కడిగి మరియు వారంలో మూడు రోజులు కచ్చితంగా గుడ్లు పెట్టాలని పిల్లలకు పౌష్టికాహారం అందే విధంగా మెనూ పాటించాలని వంట ఏజెన్సీ వాళ్లకు తెలియజేయడం జరిగింది. అలాగే ప్రతిరోజు ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ నూరు శాతం అయ్యే విధంగా చూడాలని, ఎఫ్ఎల్ఎన్, లిప్ మరియు తదితర వాటిని ఆన్లైన్లో ఎంట్రీ నమోదు చేయాలని, అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరోజమ్మ మరియు సిఆర్పి నరసింహులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి జైపాల్ రెడ్డి కృషి మరువలేనిది

### - రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** కేంద్ర మంత్రిగా ఉమ్మడి జిల్లా అభివృద్ధికి జైపాల్‌రెడ్డిచేసిన కృషి మరువలేనిదని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబెదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మాజీ కేంద్రమంత్రి ఎస్.జైపాల్ రెడ్డి వర్ధంతి నిర్వహించారు. జైపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కొత్వాల్ మాట్లాడుతూ జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. కేంద్రమంత్రిగా దేశానికి, రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. పార్లమెంట్ సమావేశాల్లో తన ప్రసంగాలతో ఆకట్టుకొని ఉత్తమ పార్లమెంటరీయన్‌గా అవార్డు పొందారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లు ఏర్పాటులో కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ టెక్కరి అనిత, నాయకులు చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, అమరేందర్ రాజు, సిరాజ్ ఖాద్రీ, లింగం నాయక్, అజ్మత్ అలీ, మహమ్మద్ అవెజ్ అహ్మద్, జహీర్, ప్రవీణ్, షా పైసల్, సుభాష్ ఖత్రి, అలిమ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విలువలతో కూడిన విద్యా

### - మండల విద్యాశాఖాధికారి : ఎస్ కృష్ణా రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్:** మండలప రిధిలోని ముస్తాపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్‌లు, షూస్, నోట్‌బుక్స్ ధాతల సహకారంతో పంపిణి కార్యక్రమం చేపట్టారు. మండల విద్యాశాఖ అధికారి ఎస్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేస్తున్నా ఉపాధ్యాయులు శిక్షణ పొంది ప్రభుత్వం నిర్వహించిన అర్హత పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి,అనుభవజ్ఞులైన వారు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విలువలతో కూడిన విద్యా అందుతుందన్నారు.మీ గ్రామ పాఠశాలకు చేయూతను అందించి పాఠశాల అభివృద్ధికి సహకరించిన గ్రామ పెద్దలను అభినందించారు. కార్యక్రమంలో క్యాతన్‌పల్లి ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచులు అంజిలయ్య గౌడ్, లాలప్ప, రంగయ్య గౌడ్, డైరెక్టర్ మల్లప్ప, మాజీ విద్యాకమిటి ఛైర్మెన్ నర్సిములు గౌడ్ పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మి, రవిశంకర్ చారి అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ గోవిందమ్మ, నర్సిములు గౌడ్, అశోక్ గౌడ్ విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కొత్తగా ఉపాధి ఆధారిత ప్రోత్సాహ పథకం

### - పీఎఫ్ నోడల్ ఆఫీసర్ శ్రీలత రెడ్డి




**పాలమూరు మేజర్ న్యూస్:** ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపిఎఫ్ఓ)లో కొత్తగా నమోదయ్యే కార్మిక ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ యోజన స్కీమ్' కింద కొత్తగా ప్రవేశపెట్టిన 'ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకం' ప్రవేశపెట్టిందని పీఎఫ్ నోడల్ ఆఫీసర్ శ్రీలత రెడ్డి తెలిపారు.సోమవారం స్థానిక చైతన్య సెంట్రల్ స్కూల్ లో పీఎఫ్ ఖాతాదారుల సమస్యలపై నిర్వహించిన 'నిధి ఆప్కే నిక్కత్ 2.0 కార్యక్రమంలో ఆమె ఈ కొత్త స్కీం గురించి వివరించారు. ఈ ఏడాది ఆగస్టు 1 నుండి కొత్తగా ఉద్యోగాల్లోకి చేరి తొలిసారి ఈపిఎఫ్ఓలో పేరు నమోదైన ఉద్యోగులకు ఈ పథకం ద్వారా 15 వేల రూపాయల ఆర్థిక ప్రోత్సాహాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, ఈ ప్రోత్సాహకం ఏడాది కాల వ్యవధిలో ఆరు నెలలకొకసారి రెండు విడుతలుగా నేరుగా ఉద్యోగుల ఖాతాలో డిబీటీ విధానంలో జమ చేస్తుందని, ఈ ప్రయోజనం లక్ష రూపాయల వరకు జీతం వచ్చే కొత్త ఉద్యోగులందరికీ వర్తిస్తుందని, కార్మిక ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ సూపర్వైజర్ శరత్, వివిధ కంపెనీల ఉద్యోగుల పాల్గొన్నారు.

# ఎడ్యుకేషనల్ హబ్‌గా మహబూబ్‌నగర్

### - సిఎం, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి, అందుకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ పార్టీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ మరియు వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపి, ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గం, ధర్మాపూర్‌లోని అల్ మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రారంభించనున్న జికె ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఏర్పాటుకు అన్ని రకాల అనుమతులు వచ్చిన సందర్భంగా పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో సియం మరియు ఎమ్మెల్యే చిత్రపటానికి విద్యార్థులు, నాయకులు పాలాభిషేకం చేశారు. ముడాచైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ చదువును మించిన సంపద ఏది ఉండదని, ఎలాంటి సంపద అయినా ఏదో ఒకరోజు నాశనం అవుతుందని, కేవలం ఒక్క చదువు మాత్రమే చిరస్థాయిగా నిలిచిపోయే ఆస్తి అని ఆయన స్పష్టం చేశారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే విద్యావంతుడు కాబట్టి విద్య యొక్క ఆవశ్యకత తెలుసు కాబట్టి చదువుకుంటేనే భవిష్యత్తు బాగుంటుందని అందుకే మహబూబ్‌నగర్‌లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా మంచి సుపరిపాలన అందిస్తునే, మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ్ మరియులా కళాశాలను అలాగే ముఖ్యమంత్రిని ఒప్పించి ఐఐఐటి కళాశాలను మహబూబ్‌నగర్‌కు మంజూరు చేయించారని, ఇప్పుడు మైనారిటీ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు అన్ని విధాలా కృషి చేశారని, ఎమ్మెల్యే విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా స్వాగతిస్తూ ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తు న్నారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, గోపాల్ యాదవ్, రాఘవేందర్ రాజు, సిజె బెనహార్, సాయిబాబా, రాములు యాదవ్, అజ్మత్ అలి, అవేజ్, నాగరాజు, అలీం, దోమ పరమేశ్వర్, ఇసా ఆమోది, విద్యార్థి సంఘాల నాయకులు ఆయేషా, సంతోష్, సురేష్, మహ్మద్ ఫజల్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో మరో మైలురాయి మైనార్టీ ఇంజనీరింగ్ కళాశాల

### - కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వం అనుమతి గొప్ప అవకాశం
### - టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏ సంజీవ్ ముదిరాజ్



**పాలమూరు మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్‌కు మైనార్టీ ఇంజనీరింగ్ కళాశాల రావడం విద్యారంగంలో మరో మైలురాయిగా చెప్పుకోవచ్చని టీపీసీసీఏ సంఘం ముదిరాజ్ అన్నారు. ప్రతి ఒక్కరికి సమానంగా, నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న కాంగ్రెస్ పార్టీ యొక్క అఖండ సంకల్పానికి ఇది నిలువెత్తు నిదర్శనం అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహబూబ్‌నగర్ జిల్లా ధర్మాపూర్‌లోని సలేమానగర్‌లో కొత్త ఇంజినీరింగ్ కళాశాల, జి.కె. ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ స్థాపనకు అనుమతి ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ సంస్థకు ఏఐసిటిఈ అనుమతి సైతం లభించిందన్నారు. హైదరాబాద్‌జేఎన్టీయూకు అనుబంధంగా ఉంటుందన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో ప్రారంభం కానున్న ఈ కళాశాలలో నాలుగు కీలక బీటెక్ కోర్సులు అందుబాటులో ఉండనున్నాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ %ఽ% మెషీన్ లెర్నింగ్, కంప్యూటర్ సైన్స్ %ఽ% ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ %ఽ% ఐటీ, మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి ప్రతి కోర్సుకు 60 సీట్లు లభ్యమవుతాయన్నారు. ఇంజనీరింగ్ కళాశాల మంజూరు రావడం పట్ల మా ఆయన వర్షం వ్యక్తం చేశారు. కేవలం ఒక పరిపాలనా నిర్ణయం మాత్రమే కాదని, దూరదృష్టి కలిగిన నాయకులు, విద్యాపరులు, విద్యను రాజకీయాలకు పక్కన పెట్టి ప్రజల అభ్యున్నతిని కేంద్రంగా పెట్టుకున్న ప్రగతిశీల ప్రభుత్వంలోని నిరంతర కృషికి ఫలితంగా సాధ్యమైందని చెప్పారు. మహబూబ్‌నగర్ శాసనసభ సభ్యుడు యెన్నం శ్రీనివాస్ రెడ్డి విద్యరంగ అభివృద్ధికిఅంకితమై పనిచేస్తున్నారని కొనియాడారు. ఐఐటీ, న్యాయ కళాశాలలు స్థాపన నుండి, తెలంగాణ స్కిల్ యూనివర్సిటీతో ఇంగ్లీషు మరియు సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ కోసం ఒప్పందాలు కుదుర్చే ప్రయత్నం వరకు, ఆయన నాయకత్వం యువతకు అనేక అవకాశాల తలుపులు తెరిచిందని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కళాశాల రావటం వెనక మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి ఇంతియాజ్ ఈసాక్, రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరంగా అనుసంధానం చేస్తూ అనుమతుల సాధన కోసం కృషి ప్రశంసనీయం మన్నారు. రాజకీయాలకు అతీతంగా సమాజ అభివృద్ధికి కట్టుబడి పనిచేయడం స్ఫూర్తిదాయకమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సమగ్ర అభివృద్ధి పట్ల నిబద్ధతకు నిదర్శనమని,రాజకీయ వి భేదాలు ఎదురుగా ఉన్నా ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయవచ్చని నిరూపించిందన్నారు. జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ కే ఎస్ రవికుమార్ దశాబ్దాల క్రితం మహబూబ్‌నగర్‌లో నాణ్యమైన ఇంజినీరింగ్ విద్యకు పునాది వేశారని, ఆయన కళాశాల ప్రస్తుతం స్వయంప్రతిపత్తి హోదాలో ఉందన్నారు. మహబూబ్నగర్‌లో చదివి, ఇక్కడ విద్యరంగం కష్టసుఖాలు, ప్రజల అవసరాలు తెలిసిన వ్యక్తులుగా ప్రజల మేలు కోసం ఆలోచించే గొప్ప దృఢ సంకల్పంతో సాధ్యమైందన్నారు. జిల్లా అభివృద్ధి కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీపై తరచూ ఆరోపించే మతపరమైన ప్రాధాన్యత నెపథ్య ఆరోపణలకు గట్టి ప్రతిస్పందనగా చెప్పుకోవచ్చన్నారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యను అందించాలన్న సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ దృఢ సంకల్పానికి ప్రతీక ఇంజనీరింగ్ కళాశాల అని పేర్కొన్నారు.

## జూరాలకు వరద ప్రవాహం

### - ఇన్ఫ్లో ఒక లక్ష 34 వేల క్యూసెక్కుల నీరు



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులోకి స్వల్పంగా వరద ప్రవాహం వచ్చి చేరుతుంది అంతే మొత్తంలో కూడా దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటి విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి మట్టం 7,914 టీఎంసీలుగా ఉన్నది. స్పిల్ వే గేట్ల ద్వారా 12 గేట్లు ఎత్తి 1,19,544 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. అలాగే ఐదు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి కోసం 27,591 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 48 క్యూసెక్కుల నీరు నెట్టెంపాడు లిఫ్ట్ ద్వారా 750 క్యూసెక్కుల నీటిని బీమా లెఫ్ట్ 2 ద్వారా 750 క్యూసెక్కుల నీటిని కోయిల్ సాగర్ లిఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కుల నీటిని ఎడమ కాలువ ద్వారా 1030 కుడి కాలువ ద్వారా 500 క్యూసెక్కుల నీటిని ఆర్డీఎస్ లింకు కెనాల్ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని సమాంతర కాలువ ద్వారా 200 క్యూసెక్కుల నీటిని మొత్తం 1,49,978 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల,
నారాయణపేట జిల్లా : కోస్గి, కోస్గి రూరల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757